Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 136
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

గురువారం 16, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బన్సీలాల్ పేట అభివృద్ధికి ఓటు వేయండి..



3లో..

## బాన్సువాడ అభివృద్ధికి ఎంతో కృషి చేశా

### మరోమారు దీవిస్తే మరింత ప్రగతి సాధిస్తా

### ప్రచారంలో పోచారం శ్రీనివాసరెడ్డి



నిజామాబాద్,నవంబర్15 : బాన్సువాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వా దంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపానని.. నియోజకవర్గ ప్రజలకే తన జీవితం అంకితమని బాన్సువాడ బీఆర్ఎస్ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలంలోని బర్ధిపూర్, కల్లూర్, కొడిచెర్ల, పాత పొతంగల్, కొత్త పొతంగల్, హంగర్గా, జల్లాపల్లి ఫారం, జల్లాపల్లి అబాదిలో బుధవారం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్పీకర్‌కు గ్రామాల్లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఆశీస్సులతో మీ ముందుకు మరోసారి వచ్చానని తనకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కొందరు నాయకులు టూరిస్టుల్లా వస్తుంటారని వారిని ప్రజలు నమ్మొద్దన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని మ్యానిఫెస్టో విడుదల చేశారని తెలిపారు. వేల కోట్లు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని.. మరోసారి ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మి ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ఉన్నాయన్నారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కేసీఆర్‌తోనే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. స్పీకర్ ఆధ్వర్యంలో కల్లూర్, పొతంగల్ తదితర గ్రామాల్లో పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బర్ధిపూర్, పొతంగల్‌లో పలు కుల సంఘాల వారు ఏకగ్రీవంగా మద్దతూ తెలుపుతూ పత్రాలు అందజేశారు.

## నాటి నుంచి నేటి దాకా కాంగ్రెస్‌నే

# తెలంగాణకు శత్రువు



- ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు
- పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి
- ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో
- బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

బోధన్,నవంబర్15 : నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు శత్రువు కాంగ్రెస్ పార్టీనే అని ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. బోధన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. మూడోసారి అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తున్నాం. ఈ దేశంలో ఇంకా కూడా ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాలేదు. ఇంకా కూడా కులం, మతం పేరిట కొట్లాటలు, పంచాయితీలు, ఝూటా వాగ్దానాలు, ఆరోపణలు, అభాండాలు.. ఒక పిచ్చిపిచ్చిగా గడబిడి జరుగుతుంది. దీనికి కారణం ఏంటంటే ప్రజాస్వామ్య ప్రక్రియలో రావాల్సిన పరిణితి రాకపోవడం. ఏయే దేశాల్లో ప్రజాస్వామ్య ప్రక్రియ పరిణితి చెందిందో ఆ దేశాలు అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతున్నాయి. మనం కూడా అలా బాగుపడాల్సిన అవసరం ఉంది అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతి ఎన్నికలో ప్రతి పార్టీకో మనిషి నిలబడుతారు. బీఆర్ఎస్ తరఫున షకీల్ బాయ్ నిలబడ్డాడు. కాంగ్రెస్ తరఫున ఒకాయన నిలబడ్డాడు. బీజేపీకి కూడా ఒకరు ఉంటారు. ఇండిపెండెంట్ ఒకరిద్దరు ఉండొచ్చు. ఈ అభ్యర్థుల గురించి ఆలోచన చేయాలి. మంచి చెడ్డవారు ఎవరు అని ఆలోచన చేయాలి. అభ్యర్థుల వెనుక ఉండే పార్టీల గురించి ఆలోచన చేయాలి. ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలిస్తే అక్కడ ఆ గవర్నమెంట్ ఏర్పడతుంది. మంచి గవర్నమెంట్ రాకపోతే ఐదేండ్లు ఏం చేయలేం. లేనిపోని ఇబ్బందులు వస్తాయి. ఏ పార్టీకి అధికారం ఇస్తే ప్రజల గురించి ఆలోచించారని ఆలోచించి ఓటేయాలి. ప్రజలు గెలవనంత వరకు దేశం అనుకున్నంత ముందుకు పోదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజల హక్కులు, నీళ్లు, నిధుల కోసం. కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు అధికారంలో మిగతా 3లో..

## ఓటు బ్రహ్మాండమైన

# వజ్రాయుధం

- మీరేసే ఓటుతోనే అభివృద్ధి సాధ్యం
- అభ్యర్థి గుణగణాలు ఆలోచించాలి
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే గోదాట్లో ముంచుతారు
- గతంలో ఎప్పుడూ ఏమీ చేయలేదని తెలుసు
- గులాబీ జెండానే తెలంగాణకు అండ
- కామారెడ్డి జిల్లా పర్యటనలో సిఎం కెసిఆర్



కామారెడ్డి,నవంబర్15 : రాష్ట్రం గర్వపడేలా ఎల్లారెడ్డి, కామారెడ్డిలను అభివృద్ధి చేస్తానని సీఎం కేసీఆర్ ప్రకటించారు. కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎల్లారెడ్డి అభ్యర్థి జాజుల సురేందర్‌ను ఎన్నికల్లో ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'మన దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయింది. ప్రజాస్వామ్య పక్రియలో రావాల్సినటువంటి పరిణితి ఇంకా రాలేదు. ఏయే దేశాల్లో అయితే వచ్చిందో బ్రహ్మాండంగా దూసుకుపోతున్నయి. ఎలక్షన్లు చాలా వచ్చాయి.. పోయాయి. ఇది మామూలుగా జరిగే విషయమే. ఇంత కాకుండా రెండు విషయాలపై మీరు గట్టిగా నిర్ణయిస్తే చాలా మంచి జరిగే అవకాశం ఉంటుంది. ఎన్నికల్లో అభ్యర్థి గుణం, గణం మంచీచెడు, వ్యక్తిత్వంపై ఆలోచన చేయాల్సిందే. అంతకంటే ముఖ్యంగా పార్టీలు ముఖ్యం. ఇక్కడ ఏ ఎమ్మెల్యే గెలుస్తడో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుంది' అన్నారు. మీ దగ్గర ఉండే బ్రహ్మాండమైన ఒకే ఒక ఆయుధం. వజ్రాయుధంలాంటిది మీ ఓటు. ఆ ఓటు ఆషామాషీగా వేయడం కాకుండా గ్రామం, పెద్దలంతా కూర్చొని విచారించి రాయిందో రత్నమేందో గుర్తుపట్టి ఓటు వేసిన నాడు ప్రజలు గెలువడం ప్రారంభమవుతుంది. ప్రజలు గెలిచినప్పుడు నిజమైన ప్రజాస్వామిక పరిణితి అవుతుంది. మంచి ఫలితాలు వస్తయ్. దేశం బాగుపడుతుంది. గెలిచిన ప్రభుత్వాలు మిగతా 3లో..

# జనగామ మట్టికి పౌరుషం ఉంది

- గడీల పాలనపై తిరగబడ్డ ఘనత దీనిది
- కెసిఆర్‌ను ఓడించడానికి కలసికట్టుగా రావాలి
- జనగామ సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు



జనగామ,నవంబర్15 : జనగామ మట్టికి పౌరుషం ఉందని, గడీల పాలనపై తిరగబడ్డ ఘనత దీనిదిని పిసిసి రేవంత్ రెడ్డి అన్నారు. కెసిఆర్‌ను ఓడించడానికి కలసికట్టుగా రావాలని జనగామ సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపునిచ్చారు.కేసీఆర్ పంచన మాజీమంత్రి పొన్నాల లక్ష్మయ్య చేరితే ఆయన గౌరవం ఏమైనా మిగిలిందా అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించిన నేత పొన్నాలని అన్నారు. చివరు తిట్టిన కెసిఆర్ పంచన చేరడం ఆయనకేమీ మర్యాదో చెప్పాలన్నారు. బుధవారం నాడు జనగామలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడతూ..ఈ జన సందోహాన్ని చూస్తుంటే కాలనాగుల పని పట్టడానికి పుట్టలోనుంచి చీమలు బయటకు వచ్చినట్లుంది. జనగామలో పల్లా రాజేశ్వరరెడ్డిని ఓడించి బొంద పెట్టడానికి వచ్చిన మీకు అభినందనలు. పొన్నాల లేదని ఇక్కడ ఇబ్బంది జరుగుతదేమో అనుకున్నా...కానీ మిమ్మల్ని చూశాక నాకు ధైర్యం వచ్చింది. కన్నతల్లి లాంటి పార్టీని, కార్యకర్తలను మోసం చేసినవారికి బండకేసి కొడతామని నిరూపించారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి గురించి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అర్ధనగ్న ప్రదర్శన చేసి చెప్పిండు. వీళ్లిద్దరి బాగోతం గడీలో ఉన్న దొరకు తెలుసని రేవంత్‌రెడ్డి ఎద్దేవ చేశారు. ఈ ప్రాంతంలో మట్టికి ఒక పౌరుషం ఉంది. దొరల రాజ్యంపై పోరాటం చేసి ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర ఈ ప్రాంతానిది. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను మోసం చేసి పొన్నాల శత్రువు పంచన చేరాడు. అమెరికాలో మాట్లాడుకుని కేసీఆర్ పంచన చేరాడు. జనగామ ప్రజలు లక్ష కోట్లు దోచుకున్న దొంగ వైపు ఉంటారో ధర్మం వైపు ఉంటారో తేల్చుకోండి. ప్రజా ప్రభుత్వంలో పేదలను ఆదుకునేందుకు సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మాహిళలకు ప్రతీ నెల రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రైతుల కు ప్రతీ ఏటా ఎకరాకు రూ.15వేలు, రైతు కూలీలకు ప్రతీ ఏటా రూ.12వేలు, ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందజేస్తాం. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రగతి భవన్ లోకి కాంట్రాక్టర్లకు తప్ప ఎవరికీ ప్రవేశం లేదు. ప్రజలకు ప్రవేశం లేని ప్రగతి భవన్ ఉంటే ఏంది లేకుంటే ఏంది? కేసీఆర్ ఉంటే మీకు వచ్చే పెన్షన్ రూ.2వేలు.. కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడగొడితే రూ.4వేలు వస్తాయి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే చేయూత పథకం ద్వారా నెలకు రూ.4వేలు పెన్షన్ అందిస్తామని రేవంత్‌రెడ్డి అన్నారు.

## కెసిఆర్ అంటేనే అభివృద్ధికి చిరునామా

- రాష్ట్రమంతా పింక్ వేవ్ వీస్తోంది
- మూడోసారి సిఎంగా కసిఆర్ గెలుపు
- బోధన్ సభలో ఎమ్మెల్సీ కవిత వెల్లడి

మిగతా 3లో..

## ప్రజానాడి





## మూడోసారి సీఎం అయి కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారు : మంత్రి హరీశ్‌రావు

- రాష్ట్రంలో కరువుగానీ, కర్ఫ్యూలుగానీ లేవు
- సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చాము
- ప్రజలు పోలింగ్ బూత్‌లలో ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలి : హరీశ్‌రావు



హైదరాబాద్,నవంబర్15 : దక్షిణ భారతదేశంలో ఇంతవరకు ఎవరు కూడా ఒక రాష్ట్రానికి వరుసగా మూడోసారి సీఎం కాలేదని, కానీ కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి మూడోసారి సీఎం అయ్యి చరిత్ర సృష్టిస్తారని మంత్రి హరీశ్‌రావు ఉన్నారు. బుధవారం మధ్యాహ్నం టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో కరువుగానీ, కర్ఫ్యూలుగానీ లేవని, కాబట్టి ప్రజలు మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించబోతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. సీఎం నేతృత్వంలో హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీ మార్చామని చెప్పారు. నగరానికి గ్రీన్ సిటీ అంతర్జాతీయ అవార్డును కూడా సాధించామని గుర్తుచేశారు. ప్రతిపక్షాలకు ఒక అజెండా లేదని మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు బీఆర్ఎస్ నేతలను అసభ్య పదజాలంలో దూషిస్తున్నారని, అది సభ్యత కాదని మంత్రి హితవుపలికారు. ప్రతిపక్ష నేతలకు ప్రజలు పోలింగ్ బూత్‌లలో బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ బిడ్డ కేసీఆర్‌ను ఓడించడానికి రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటయ్యాయని ఆయన విమర్శించారు. ఆ రెండు పార్టీలకు రాష్ట్ర ప్రయోజనాల కంటే రాజకీయ ప్రయోజనాలే ముఖ్యమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను కాపీ కొట్టిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి గతంలో ఇచ్చిన హామీలను కూడా నెరవేర్చని చరిత్ర ఉన్నదని విమర్శించారు. రాష్ట్ర సంపద బాగా పెరిగిందని, అప్పులలో తెలంగాణ రాష్ట్రం కింద నుంచి ఐదో రాష్ట్రంగా ఉన్నదని మంత్రి తెలిపారు. రాష్ట్ర సంపదను ఇంకా పెంచుతామని, ప్రజలకు పంచుతామని మంత్రి చెప్పారు. హైదరాబాద్‌లో మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తామన్నారు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా విఫలమైందని మంత్రి ఆరోపించారు. అక్కడ వాళ్లు చెప్పుకుంటున్న 5 గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని, కేవలం 2 గంటల కరెంటు మాత్రమే ఇస్తున్నారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో దేశంలో ప్రాంతీయ పార్టీలదే హవా కొనసాగుతుందని మంత్రి చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో 30 శాతం ప్రసవాలు మాత్రమే జరిగేవని, ఇప్పుడు 76 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. మన ఊరు-మన బడి పథకంలో రాష్ట్రంలోని పాఠశాలల రూపురేఖలే మార్చేశామని మంత్రి తెలిపారు. వెయ్యికి పైగా గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు.

## తెలంగాణ కు స్వ పరి పాలన కావాలి



- కాంగ్రెస్, బీజేపీ ల మాటలు నమ్మవద్దు
- ముచ్చట గా మూడో సారి కెసిఆర్ ను ముఖ్య మంత్రి ని చేద్దాం
- ఢిల్లీ దొరల చేతిలో రాష్ట్రాన్ని పెట్ట వద్దు
- ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి కేటీఆర్

కోరుట్ల /కథలాపూర్ నవంబర్ 15 (ప్రజా మంటలు) : ఈ ఎన్నికలు వ్యక్తుల మధ్య జరుగుతున్నవి కాదు...భవిష్యత్ బాగు కొరకు జరుగుతున్న ఎన్నికలని, ఆడబిడ్డ కన్నీళ్ళకు కారణమైన బీజేపీ డిపాజిట్ గల్లంతు చేసి, చల్మెడను గెలిపించే బాధ్యత మీది... నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని కేటీఆర్ అన్నారు. జగిత్యాల జిల్లా కథలాపూర్ మండల కేంద్రంలో ప్రజా ఆశీర్వాద సభ లో ఐటీ శాఖ మంత్రివరులు తారక రామారావు మాట్లాడుతూ, గత 65ఏండ్లుగా చేయని అభివృద్ధి ఇప్పుడేం చేస్తారని, వేములవాడ నియోజకవర్గ పర్యటనలో మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు 13ఏండ్ల పాటు సుదీర్ఘ పోరాటం చేసిన తర్వాత సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మళ్ళీ ఢిల్లీ దొరల చేతుల పెడదామా .....?అంటూ ప్రశ్నించారు. కథలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన కథలపూర్, మేడిపల్లి, భీమారం మండలాల ప్రజా ఆశీర్వాద సభలో, రుద్రంగి మండల కేంద్రంలో రోడ్ షో, చందుర్తి మండలం మిగతా 3లో..

# కరెంట్ పై అర్ధసత్యాలు !

కరెంట్ కావాలా ..కాంగ్రెస్ కావాలా అంటూ బిఆర్ఎస్ నేతు ప్రచారంలో ఎదురుదాడితో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ వస్తే అంధకారంలోకి వెళతామన్న భయాలు సృష్టిస్తున్నారు. కాంగ్రెస్ వస్తే తెలంగాణ ఆగం అవుతుందన్న భయాలను రెచ్చగొడుతున్నారు. మొత్తంగా కాంగ్రెస్ భయం బిఆర్ఎస్‌ను వెన్నాడుతోంది. కరెంట్‌తో ప్రజల జీవితాలను మార్చామని చెబుతున్నారు. అయితే కరెంట్ కొనుగోళ్లపై మాత్రం మాట్లాడడం లేదు. ఎంత రేటుకు కొంటున్నారన్న వివరాలు ఇవ్వడం లేదు. దీంతో సహజంగానే అనుమానాలు వస్తున్నారు. దీనికితోడు కరెంట్ కావాలంటే బిఆర్ఎస్ అంటూ.. ఎన్నికల ప్రచారంలో ఊదరగొడుతున్నారు. రేవంత్ రెడ్డి మూడు గంటల కరెంట్ చాలంటున్నారంటూ..ప్రజలను మోసం చేసే పనిలో ఉన్నారు. ఇదే విషయాన్ని ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. సిఎం కెసిఆర్ సైతం ఇదే అంశాన్ని ప్రధానంగా ఎత్తి చూపుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ విసిరిన సవాళ్లను పక్కన పెట్టి ఆత్మరోణలో పడ్డారు. నిజంగా 24 గంటల కరెంట్ ఇస్తున్నామని ఎక్కడా గట్టిగా చెప్పలేకపోతున్నారు. సబ్ స్టేషన్ల వారీగా లెక్కలు చెప్పాలన్న డిమాండ్÷-కు అధికార బిఆర్ఎస్ నుంచి సమాధానం లేదు. ఉచిత విద్యుత్ పేరుతో జరుగుతున్న దోపిడీని కాంగ్రెస్ ముఖ్యంగా రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారు. దీనిని ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. అందుకే రేవంత్ రెడ్డి కూడా ఎదురుదాడికి దిగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కల్వకుంట్ల కుటుంబం ట్రాన్స్‌ఫార్మర్లు పేలిపోతాయని హెచ్చరిస్తున్నారు. లక్షలకోట్ల అవినీతిని కక్కిస్తామని, భూదోపిడీని బట్టబయలు చేస్తామని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ..కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం కేసీఆర్ ఫ్యామిలీ కేటీఆర్, హరీష్ రావు, కవిత, సంతోష్‌ల కరెంట్ ఊడగొడుతం అన్నారు. కరెంట్‌కు కరెంట్‌తోనే సమాధానం చెప్పేలా రేవంత్ ప్రసంగాలు, ప్రచారాలు సాగుతున్నాయి. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు దిగమింగాడు. వెయ్యి ఎకరాల ఫార్మ్ హౌస్ కట్టుకున్నావని అంటూ రేవంత్ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లో పది ఎకరాల గడీని కట్టుకున్నాడు. ఇంటికో ఉద్యోగం అని ప్రజలను మోసం చేసి తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నాడు. కాంగ్రెస్ హయాంలో ప్రభుత్వ ఉద్యోగులకు నెల ప్రారంభంలో జీతం ఇచ్చాము. 20వ తేదీ వచ్చినా జీతాలు ఇయ్యలేని దుస్థితికి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తెచ్చాడు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత, ఎర్రబెల్లి దయాకర్‌రావు కరెంట్ తీసేస్తా. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దొర దగ్గర బానిసలుగా పడిఉంటారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే మీకోసం ప్రశ్నిస్తారు. హామీ ఇచ్చి తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. 6 గ్యారెంటీలు ఇప్పుడు హామీ ఇస్తున్నాం, వచ్చే నెలలో అమలు చేసి తీరుతామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ ఎన్నికలు ఆషామాషీ ఎన్నికలు కాదని, ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ ఎవడిపాలైంది, ఇప్పుడు ఎవడేలుతున్నడు అని ప్రశ్నించారు. నిజానికి కాంగ్రెస్ సంధిస్తున్న ప్రశ్నలకు బిఆర్ఎస్ వద్ద సమాధానం లేదు. కరెట్ పూర్తిగా ఇస్తున్నామని ఖచ్చితంగా చెప్పడం లేదు. నిరుద్యోగుల విషయంలో మోసం చేసింది. ధరణి పేరుతో రైతులను మోసం చేసింది. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు (పనులు పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగింది, అన్నారం పగిలింది.. సుందిదిళ్లకు దిక్కులేదు. లక్ష కోట్లు దిగమింగి పేక మేడలు కట్టిండన్న విమర్శలకు సమాధానం లేదు. స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం తెలంగాణ తెచ్చుకున్నం. త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ దొర కాళ్ల కింద నలిగిపోతోందని ఆవేదన సర్వత్రా ఉంది. ధనిక రాష్ట్రంలో ప్రతీనెలా మొదటి తారీఖు జీతాలు ఇవ్వలేని దుస్థితి ఉంది. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని కేసీఆర్ అంటుండు..ఈ ఎన్నికలు దొరలకు ప్రజలకు మధ్య

జరుగుతున్నాయని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. ఇకపోతే కేసీఆర్ ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెరవేర్చలేదు. బీఆరెస్ ఆరుగురు మహిళలకు టికెట్లు ఇస్తే.. కాంగ్రెస్ 12 మంది మహిళలకు టికెట్లు ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నిరుద్యోగ యువతకు న్యాయం జరుగుతుందని,లేకపోతే 30లక్షల మంది నిరుద్యోగ యువకులు అడవి బాట పట్టే పరిస్థితి వస్తుందని పిపిసి చీఫ్ రేవంత్ రెడ్డి హెచ్చరించారు. నిరుద్యోగ యువతి ప్రవల్లిక ఆత్మహత్య చేసుకుంటే.. కేసీఆర్ ప్రభుత్వం ఆ కుటుంబం పరువును బజారుకీడ్చిందన్నారు. ఎలా ఆమె కేసును అభాసుపాలు చేశారో మనమంతా చూశామన్నారు. శిశుపాలుడి వంద తప్పులు పూర్తయ్యాక శిరచ్ఛేదనం జరిగింది. పాపాల భైరవుడు కేసీఆర్ వంద తప్పులు పూర్తయ్యాయి. ఈ ఎన్నికల్లో శిరచ్ఛేదనం జరగాల్సిందే.. బీఆర్ఎస్ ప్రభుత్వం నేల కూలాల్సిందేనని అన్నారు. పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసిందేం లేదు. తన కుటుంబ సభ్యులకు పదవులు ఇచ్చుకుండు.. సర్పంచులు బిల్లులు రాక ఆత్మహత్య చేసుకుంటుంటే.. పట్టించుకోవడం లేదు. రాష్ట్రంలో ఆడబిడ్డలు ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితి కేసీఆర్ పాలనలో దాపురించింది. మొత్తంగా ఎన్నికల వేళ కెసిఆర్ తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఎదురుదాడితో కాంగ్రెస్ ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో ప్రజల నుంచి వస్తున్న ప్రశ్నలకు సమాధానం చెప్పేస్థితిలో అధికార పార్టీ లేదని తేలిపోయింది. దీనిని బట్టే బిఆర్ఎస్ చిత్తశుద్ధి ఏపాటితో అర్థం చేసుకోవచ్చు.

# కానరాని మీడియా స్వేచ్ఛ...

## నవంబర్ 16... జాతీయ పత్రికా దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. భారత దేశంలో ప్రతి సంవత్సరం నవంబరు 16 వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవం జరుపుకుంటారు. 1956లో భారత తొలి ప్రెస్ కమిషన్ సిఫార్స్ మేరకు 1966 నవంబర్ 16 వ తేదిన ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం నవంబర్ 16వ తేదిన జాతీయ పత్రికా దినోత్సవాన్ని జరుపు కోవడం జరుగుతుంది. భారత దేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి. అయితే భారతదేశ కౌన్సిల్కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. అనేక సంవత్సరాలుగా ప్రెస్ కౌన్సిల్ పత్రికా రంగానికి ఎదురయ్యే సవాళ్లు, సమస్యల గురించి ప్రతి నవంబరు 16న సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఇక అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికలు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి




అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్స వాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చు కొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఘణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే. మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపు తున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే, కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి.

అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా. పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగు తున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్ గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగి పోయింది. ఒకరి ప్రయోజ నాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు. కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డు పెట్టుకొని లాభాలు సంపాదిం చటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించ టంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్షిప్ విధించింది. ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్షు అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్థలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం. మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసు కోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటు లోకి రావటంతో గోబెల్సు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు.

అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి. అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. స్వేచ్ఛాయుతమైన, జవాబు దారీ తనంతో కూడిన దిగా మీడియా వుండా లనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వే చ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహ రించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్‌పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.

## తల్లీ కొడుకుల జాయింట్ అకౌంట్

### నగదు బదిలీకి జగన్ సర్కార్ మెలిక

**విశాఖపట్టణం,నవంబర్15 :** జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల లబ్ధి పొందేందుకు ప్రభుత్వం సరికొత్త మెలిక పెట్టింది. తల్లితోపాటు విద్యార్థికి సంయుక్త బ్యాంకు ఖాతా ఉంటేనే నగదు జమ చేస్తామని ఉత్తర్వులు జారీ చేసింది. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాల లబ్ధి పొందేందుకు ప్రభుత్వం సరికొత్త మెలిక పెట్టింది. తల్లితోపాటు విద్యార్థికి సంయుక్త బ్యాంకు ఖాతా ఉంటేనే నగదు జమ చేస్తామని ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 28న విద్యా దీవెన నాలుగో విడత నిధులు విడుదల చేయనుంది. ఈ క్రమంలో ఈనెల 24లోగా అందరూ ఉమ్మడి ఖాతాలు తెరవాలని ఆదేశించింది. దీంతో తల్లులు పను లు మానుకొని, విద్యార్థులు కళాశాలలకు సెలవు పెట్టి బ్యాంకులకు వెళ్లా ల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో చదువుకు ఆటంకం కలుగు తోందని వాపోతున్నారు. ఇన్నాళ్లు లేనిది ఇప్పుడిలా కొత్త నిర్ణయం వెలువ రించడం కచ్చితంగా ఓట్ల రాజకీయమేనని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. లబ్ధిదారుల్లో పలువురికి ఓటు హక్కు ఉన్నందున వారిని ఆకట్టుకునే క్రమంలో తిప్పలు పెడుతోందని ఆరోపిస్తున్నారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన సునీల నగరంలోని ఓ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రస్తుతం సీఎస్ఈ ఆఖరి సంవత్సరం చదువుతోంది. ఆమెకు, తల్లికి సంయుక్త బ్యాంకు ఖాతా లేదు. దీంతో సంయుక్త ఖాతా నిమిత్తం మంగళవారం ఉదయం విశాఖ నుంచి గుడివాడకు బయలుదేరి వెళ్లారు. వీరే కాదు.. ఇంకా ఎందరో ప్రస్తుతం ఇలా హడావుడి పడుతున్నారు. విశాఖ జిల్లాలో 27,781 మంది విద్యార్థులను జగనన్న విద్య, వసతి దీవెన పథకానికి అర్హులుగా తేల్చారు. వారిలో 27,310 మందికి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం అందరూ సంయుక్త ఖాతాలు తెరవాలి. 'సంయుక్త ఖాతాలు తెరవడంపై ఇప్పటికే బ్యాంకులకు ఆదేశాలు జారీ చేశాం. అన్ని చోట్ల పక్రియ ప్రారంభమైంది. అన్ని బ్యాంకుల్లోనూ గడువులోగా మొత్తం ఖాతాలు తెరిచేలా కృషి చేస్తున్నాం' అని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ తెలిపారు. విశాఖకు చెందిన అనేక మంది విద్యార్థులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో చదువుతున్నారు. వారంతా ఖాతాలు తెరిచేందుకు ఇక్కడకు రావాలి. జిల్లాలో ఏయూ తోపాటు 14 ఇంజినీరింగ్, 12 డిగ్రీ కళాశాలలు, 10కి పైగా పాలిటెక్నిక్ కళాశాల లున్నాయి. ఆయా విద్యా సంస్థల్లో ఇతర ప్రాంతాలకు చెందిన వందలాది మంది విద్యనభ్యసిస్తున్నారు. వారు సొంతూళ్లకు వెళ్లక తప్పడం లేదు. మరోవైపు గడువు తక్కువ రోజులే ఉండటం, కొన్ని బ్యాంకుల్లో సిబ్బంది సైతం సరిగా సహకరించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో లేదా దసరా సమయంలో ఈ నిర్ణయం చెప్పినా బాగుండేదని అభిప్రాయపడుతున్నారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ " శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# ఏది జరిగినా మన మంచికే..!




రంగాపురం అనే ఊరిలో రాము సోము అనే ఇద్దరు మిత్రులు ఉండేవారు. ఏ పని చేసిన ఎక్కడికి వెళ్లాలన్నా ఇద్దరు కలిసి వెళ్లేవారు. కలిసి పని చేసేవారు. రాము ప్లాస్టిక్ సామాన్లు వ్యాపారం సోము గిఫ్ట్ ఐటమ్స్ వ్యాపారం చేసేవారు.ఇలా వారిద్దరూ వచ్చిన రాబడితో తృప్తిగా జీవిస్తున్నారు. అయితే ఒక విషయంలో వారిద్దరి మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఏ సంఘటన జరిగినా ఇది మనకే ఎందుకు జరగాలి..? ఇలా జరక్క పోయి ఉంటే బాగుండేది కదా ! అని క్షణక్షణం బాధపడేవాడు సోము. ఆ బాధల నుండి తేరుకోవడానికి కొన్ని రోజులు పడుతుంది. మాటిమాటికి ఆ సంఘటన గురించి మనసులో తలుచుకొని దిగులు చెందుతూ ఉండేవాడు సోము. ఆ సంఘటనకు కారకులైన వారి పట్ల కాస్త కచ్చ భావాన్ని పెంచుకొని మనసులోనే బాధపడుతూ ఉండేవాడు సోము. అయితే ఈ విషయంలో పెద్దగా పట్టించుకునే వాడు కాదు రాము. ఏ సంఘటన జరిగినా అది మన మంచికే. .మన లాభం కోసమే. .అని భావించేవాడు రాము. తనకు కష్టం వచ్చినా నష్టం వచ్చిన మరొకరి వల్ల ఇబ్బందులు ఎదురైనా ఒక క్షణం ఆలోచించేవాడు. ఒక క్షణం బాధపడేవాడు అయినా" ఏం జరిగినా మన మంచికే" అని మనసుకు సర్దుకుని చెప్పుకొని ముందుకు వెళ్లేవాడు రాము. ఎవరి వల్ల తనకు బాధ కలిగిందో.. కష్టం కలిగిందో. ..నష్టం కలిగిందో... వారి గురించి పెద్దగా ఆలోచించేవాడు కాదు రాము. అలా రాము సోము కాలం గడుపుతున్నారు. ఒకరోజు రాము సోము హైదరాబాద్ కు సరుకులు కోసం వెళ్లాలని నిర్ణయించుకున్నారు. బనగానపల్లి ఆర్టీసీ బస్టాండ్ చేరుకున్నారు. అక్కడ ప్రొద్దుటూరు నుంచి హైదరాబాద్ వెళ్లే బస్సు బనగానపల్లి ఆర్టీసీ బస్టాండుకు కొద్ది సేపటికి చేరుకోనుంది. ఆ బస్సు కు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇద్దరు ఆ బస్సు కు వెళితే తెల్లవారుజాము అయిదు గంటలకు హైదరాబాద్ కు చేరుకుంటారు. అటు తర్వాత బేగంబజార్ కెళ్ళి తమ కావాల్సిన వస్తువులు కొనుగోలు చేయాలనేది వారి ఆలోచన. తిరిగి కొనుగోలు చేసిన వస్తువులన్నిటిని ప్యాక్ చేసుకుని అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణం చేయాలని అటువంటి నిర్ణయంతో రాము సోము ఉన్నారు. హైదరాబాదు వెళ్లేందుకు ప్రొద్దుటూరు డిపో కు చెందిన ఆర్టీసీ బస్సు ప్లాట్ ఫారం నెంబర్ టు లో వచ్చి ఆగింది. అప్పుడు సమయం రాత్రి పది గంటలు డ్రైవర్ దిగుతూ" భోజనం చేయాల్సిన వాళ్ళు ఎవరైనా ఉంటే భోం చేయొచ్చు. బస్సు 15 నిమిషాలు ఆగుతుంది." అని చెప్పి డ్రైవర్ దిగి వెళ్ళిపోయారు. డ్రైవర్ వెంట కొందరు ప్రయాణికులు కూడా బస్సు దిగి పోయారు. రాము సోము బస్సు ఎక్కి సీట్లో కూర్చున్నారు.

డ్రైవర్ తో సహా మరి కొంతమంది ప్రయాణికులు భోజనం చేసి వచ్చి బస్సులో కూర్చున్నారు. డ్రైవింగ్ సీట్లో కూర్చుంటూ "అందరూ వచ్చారా. .!బస్సు కదులుతుంది." అని చెప్పాడు డ్రైవర్. "హైదరాబాద్ వెళ్ళు ప్రొద్దుటూరు సర్వీసు కొద్దిసేపట్లో బయలుదేరుతుంది. ప్రయాణికులు ఎవరైనా క్రింద ఉంటే వెళ్ళండి" అని అనౌన్సర్ మైకులో అనౌన్స్మెంట్ చేస్తున్నాడు. అంతలో రాముకు కడుపులో తిప్పినట్లు అయింది. కడుపులో బాధ నోటిలో నీళ్ళు ఊరుతున్నాయి. అనీజీగ ఉంది. బాత్రూం వెళ్లాలి అనిపిస్తోంది రాముకు. ఆ విషయం సోముకు చెప్పాడు. "నేను బస్సు దిగుతాను "అని చెప్పాడు రాము." అరె బస్సు కదులుతుంది. ఈ బస్సు మిస్ అయితే మళ్ళీ గంట వరకు బస్సు లేదు. కొద్ది సేపటికి అంతా సర్దుకుంటుందిలే ఏమీ కాదు" అని అన్నాడు సోము.
.కానీ పరిస్థితి రాముకు తెలుస్తుంది. "బస్సులో కూర్చోలేను నా చేత కాదు ఏదో ఇబ్బందిగా ఉంది నేను బస్సు దిగుతాను "అన్నాడు రాము. అంతలో డ్రైవరు బస్సు స్టార్ట్ చేశాడు. "మనం ఈ బస్సుకు వెళ్తేనే తెల్లవారుజాము 5 గంటలకు హైదరాబాద్ చేరుకొని మనం చేసుకోవలసిన పని ఈజీగా చేసుకుంటాము. లేకుంటే గంట సమయం ఆలస్యం అవుతుంది" అని అన్నాడు సోము. "అయితే కానీ లే నువ్వు. .ఈ బస్సు కి వెళ్ళు. నేను తర్వాత వచ్చే బస్ కు వస్తాను. నువ్వు ముందు ఈ బస్సులో వెళ్ళు" అని చెప్పాడు రాము. "సరే నీ ఇష్టం జాగ్రత్తగా రా..! అని చెప్పాడు సోము. రాము తన బ్యాగుతో బస్సు దిగాడు. ఎనక ముందు ఆలోచించకుండా సరాసరిగా బాత్రూం కి వెళ్ళాడు. కడుపులో తిప్పుతోంది. హైదరాబాద్ వెళ్ళు కడప సర్వీస్ బస్సు బనగానపల్లి బస్టాండ్ నుంచి వెళ్లిపోయింది. ఆ బస్సులో సోము వెళుతూ ఉన్నాడు. రాము కు బాత్రూం పోయి వచ్చిన తర్వాత కాస్త రిలీఫ్ గా ఉంది. బస్టాండ్ లోని ఉప్పు సోడా తాగి రిలాక్స్ గా బెంచీ మీద కూర్చున్నాడు. "ఏమిటి ఇలా జరిగింది"? అని మనసులో అనుకున్నాడు. "ఏది జరిగినా మన మంచికే... ఎందుకు ఇలా జరిగింది. సరే చూద్దాం..! అని మనసులో సర్ది చెప్పుకొని ఇష్టదైవాన్నితలుచ కొన్నాడురాము. అర్ధగంట సమయం గడిచేసరికి పరిస్థితి అంతా చక్కబడింది. ఇప్పుడు కడుపులో బాగుంది. ఏ ఇబ్బంది లేదు. నీళ్లు తాగాడు. వేడివేడిగా ఒక టీ తాగి మళ్ళీ రిలాక్స్ గా కూర్చున్నాడు రాము. అప్పుడు సమయం రాత్రి పదకొండు గంటలు కావస్తోంది.సోము కి ఫోన్ చేశాడు రాము. సెల్లు రింగ్ అవుతూనే ఉంది కానీ రెస్పాండ్ లేదు. మళ్ళీ చేశాడు రాము. ఈసారి కూడా రెస్పాండ్ కాలేదు ఫోను రింగ్ అవుతూనే ఉంది. పది నిమిషాలు ఆగి మళ్ళీ సోముకు ఫోన్ చేశాడు రాము. ఈసారి ఫోను లిఫ్ట్ చేసాడు సోము. అప్పుడు సమయం 11 గంటల సమయం అవుతుంది. ఫోన్లో గలిబిలి కేకలు.. ఆందోళన గా మాటలు. అరుపులు వినిపిస్తున్నాయి. దాన్నిబట్టి చూస్తే ఏదో జరిగింది అని అర్థమవుతుంది. వెంటనే గ్రహించాడు రాము బస్సులో ఏదో జరిగింది. బేతంచెర్ల గులాయి కనుమల గాట్ సెక్షన్ లో హైదరాబాదు కడప సర్వీస్ బస్సును దొంగలు అడ్డగించారు. డ్రైవర్ను అదుపులో తీసుకొని బస్సులో ప్రవేశించి బస్సులో ప్రయాణికుల వద్ద ఉన్న బంగారు నగలు డబ్బులు దోచుకుని బస్సు దిగి వెళ్ళిపోయారు. ఆ విషయాన్ని కంగారులో భయంతో చెప్పలేక చెప్పాడు సోము. దగ్గర ఉన్న 50 వేల రూపాయలు ఒక లక్షా యాభై వేలు విలువ చేసే రెండు తులాల బంగారు చైను దొంగిలించబడ్డాయి. ఏడుస్తూ చెప్పాడు సోము. బస్ డ్రైవర్ పోలీసులకు ఫోన్ చేసి చెప్పాడు. బేతంచెర్ల పోలీస్ స్టేషన్కు రమ్మని ఫిర్యాదు చేయమని పోలీసులు చెప్పారు. బస్సు ముందుకి కదిలిపోయింది. అప్పుడు అనుకున్నాడు రాము." ఏది జరిగినా మన మంచికే.తను ఆ బస్సులో వెళ్లి ఉంటే తన దగ్గర ఉన్న లక్ష రూపాయలు రెండు తులాల బంగారు నగలు దొంగలు దోచుకుని వెళ్లిపోయేవారు "అని అనుకున్నాడు. మనస్సులో రాము."నువ్వు చెప్పినట్లు బస్సు దిగి మల్లా బస్సు కు వచ్చి ఉంటే సరిపోయిండు రా..! నీ మాట వినక పోతిని. అనవసరంగా 50వేల రూపాయలు ,లక్షా 50 వేల రూపాయలు విలువ చేసే బంగారు గొలుసు పోగొట్టుకున్నాను" అని సెల్లులోని బాధపడ్డాడు సోము."సరేలే ఇక చేసేదేముంది నువ్వు అదే బస్సులో హైదరాబాద్కు వెళ్ళు నేను వెనక బస్సులో వస్తాను. నా దగ్గర ఉన్న లక్ష రూపాయల లో నీకు యాభై వేలు ఇస్తాను.సరుకు కొందాము అని సోముకు చెప్పాడు రాము. "సరేలే.." అన్నాడు బాధగా సోము. అంతలోనే పులివెందుల బస్సు బనగానపల్లి బస్టాండ్ కు వచ్చింది. ఆ బస్సులో ఎక్కి కూర్చున్నాడు రాము. " ఏది జరిగినా మన మంచికే. .!అని ఊరికే చెప్పలేదు మన పెద్దలు "అని మనసులో అనుకున్నాడు రాము.

**పల్లోలి శేఖర్ బాబు**
**కొలిమిగుండ్ల 8008527678.**

prajamantalau daily pages (16-11)_times of varha main (13-2).qxd 11/16/2023 12:41 AM Page 4



# పలు గ్రామాలలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**సారంగా పూర్ నవంబర్ 15 (ప్రజామంటలు):** మండలంలోని రంగ పెట్, వడ్డెర కాలనీ, నాగునురు,లాచ్చుక్క పెట్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం లో భాగంగా కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను,బి అర్ ఎస్ పార్టీ అమలు చేయనున్న మ్యానీ ఫేస్టో ను వివరించి, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, మండలాన్ని, గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని తెలుపుతూ ప్రజలకు ఓటు వేయాలని అభ్యర్థించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. నాగునూరు గ్రామానికి చెందిన అరికెళ్ల దుబ్బమ్మ తన ఆసరా పెన్షన్ డబ్బుల నుండి వెయ్యి రూపాయలను ఎన్నికల ఖర్చు నిమిత్తం ఎమ్మెల్యేకి అందజేశారు. నాగునూరు గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కి మర్యాదపూర్వకంగా కలిసి సీతాఫలాల బుట్టను అందజేశారు. గంగపుత్ర సంఘం సభ్యులు ఎమ్మెల్యే కి వలతో ఘన స్వాగతం పలికారు. లచ్చుక్క పేట గ్రామ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు దాసరి ప్రదీప్ బిజెపి పార్టీ నుండి గ్రామానికి చెందిన రైతు నాయకులు అత్తినేని చిన్న రాజన్న, అత్తినేని పరమేష్, అత్తినేని గంగరాజం మరియు 20 మంది నాయకులు కాంగ్రెస్ పార్టీ నుండి బిఅర్ఎస్ పార్టీ లో చేరగా కండువా వేసి ఆహ్వానించిన శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ ప్రజా ప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

**జగిత్యాల నవంబర్ 15 (ప్రజామంటలు):** జిల్లాలో పటిష్టమైన ప్రణాళికతో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా జిల్లా ఎన్నికల అధికారితో మరియు ఇతర శాఖల సమన్వయంతో కలిసి పని చేస్తున్నామని జిల్లా ఎస్పి తెలిపారు. తద్వారా జిల్లాలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకునే వాతావరణం కల్పిస్తున్నాం

### జిల్లా లోని పోలింగ్ కేంద్రాల వివరాలు:

జిల్లాలో మొత్తం పోలింగ్ స్టేషను లు 927, సాధారణ పోలింగ్ స్టేషన్లు 676, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 251జిల్లాలో ఇప్పటివరకు బైండోవర్ చేయబడిన వ్యక్తులు 3351. గతంలో ఎలక్ట్రోరల్ నేరాలకు పాల్పడ్డ వ్యక్తులను మరియు అందులో సహకరించిన వ్యక్తులను బైండోవర్ చేయడమైనదని, రౌడీ షీట్ కలిగిన వారిని కూడా ముందస్తుగా బైండోవర్ చేయడం జరిగింది.

### స్వాధీన పరుచుకున్న వివరాలు:

ఇప్పటివరకు స్వాధీనపరచుకున్న నగదు 2,35,61,331 రూపాయలు.
లిక్కర్ లీటర్లలో 5230 సుమారుగా అంచనా విలువ 24,66,749 రూపాయలు,

### ఇతర సామాగ్రి:

3962 సారీలు, 1228 టవెల్స్ ,950 సారీపెట్టి కోట్స్, 1907 వైట్ షర్ట్స్, 132 హ్యాండ్ బ్యాగ్, 140 హాట్ బాక్సులు, 104 గడియారాలు 21 సేవింగ్ మిషన్స్ ఇతరములు అంచన విలువ 1,41,49,846 రూపాయలు. సీజ్ చేసిన నగదు, లిక్కర్, గోల్డ్, ఇతర వస్తువుల విలువ మొత్తం విలువ 4,17,36,140/- రూపాయలు

### చెక్ పోస్ట్ లు:

అన్ని ప్రభుత్వ శాఖల సమక్షంలో, సమన్వయము తో జిల్లా సరిహద్దుల్లో ఉన్న 9 చెక్ పోస్ట్ ల లో 24 గంటలు సిబ్బంది అందుబాటులో ఉండేలా ప్రణాళికతో ఏర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా మొబైల్ చెక్ పోస్టు లను ను ఏర్పాటు చేయడంతో పాటు సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్, నాక బంది వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

### లైసెన్సుడు ఆయుధముల డిపాజిట్ :

ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నియామవళి అనుసారంగా లైసెన్సు కలిగిన ఆయుధములు అన్నియు డిపాజిట్ కొరకు అండర్ సెక్షన్ 144 సిఆర్ సిపిసి అనుసరించి నిషేధాజ్ఞలు జారీ చేయడం జరిగింది , ఇప్పటికే జిల్లా లో ఉన్న మొత్తం 44 ఆయుధములు డిపాజిట్ కాబడినవి.



### సోషల్ మీడియా నిఘా కొరకు ఐటీ సభ్యులతో కూడిన స్పెషల్ టీం :

అనవసరమైన విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే లేదా ఇతరులను కించపరిచే విధంగా ఉండేటువంటి పోస్టులు పెట్టే వారిపై వేగవంతమైన చర్యలు తీసుకునేందుకు గాను ఐటీ కోర్ టీం సభ్యులతో కూడిన స్పెషల్ టీం ను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ నందు ఏర్పాటు చేయడం జరిగినది. కావున ఏదైనా వాట్సాప్ గ్రూపుల్లో లేదా ఇతర సోషల్ మీడియా లో పెట్టేటువంటి పోస్టులకు వాటి యొక్క గ్రూప్ అడ్మిన్లు బాధ్యత వహించవలసి ఉంటుందని ఎస్పి స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి గారు కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతిపక్షాల మాటలు నీటిమూటలే



### బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యం

### మళ్ళీ సిఎం గా కేసీఆర్

### మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు

### దామెర, దండేపల్లి గ్రామాల్లో కెప్టెన్ ప్రచారం

**ఎల్కతుర్తి నవంబర్ 15 (ప్రజామంటలు):** అధికారం కోసం ప్రతిపక్షాలు అబద్దపు హామీల్ని ఇచ్చి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నాయని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని, కొత్త రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన ఘనత సి ఎం కేసీఆర్ దేనని మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి. లక్ష్మికాంత రావు అన్నారు. బుధవారం ఎల్కతుర్తి మండలం దామెర, దండేపల్లి గ్రామాల్లో అయన ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో కెప్టెన్ కు ఘన స్వాగతం పలికారు. వివిధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలతో మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బీ ఆర్ ఎస్ పార్టీ పనిచేస్తోందని, దేశంలోనే ఎక్కడ లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనను చూశామని రైతులను నీళ్లు ఇవ్వలేదని, విత్తనాలు, ఎరువుల కొరత ఉండేదని, రైతులు ఆత్మహత్యలు చూసుకునేవారని గుర్తు చేసారు. నేడు బీ ఆర్ ఎస్ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ ఇస్తోందని, గోదావరి జలాలు బీడు భూములను సస్యశ్యాలమం అయ్యాయని అన్నారు. పల్లెల్లోనూ సిసి రోడ్లు, స్మశానవాటికలు, హరితహారం, డంపు యార్డులు వంటి కార్యక్రమాలు అవుతున్నాయని అన్నారు. విద్య, వైద్య రంగాల్లో పెద్ద పురోగతిని తెలంగాణ సాధించిందని అన్నారు. ఈ అభివృద్ధి ఇలాగె కొనసాగాలంటే.. మళ్ళీ బీ ఆర్ ఎస్ అధికారంలోకి రావాలని అన్నారు. ఉద్యమ జ్ఞాపకాలను కార్యకర్తలు నెమరు వేసుకున్నారు.

### ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించాలి

ఎన్నికల విషయమై బీ ఆర్ ఎస్ శ్రేణులు గ్రామాల్లో అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి, ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందాయని, ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు. "కారు" గుర్తు ఈవిఎం లో ఎక్కడ ఉందో ఎలా ఓట్లు వేయాలో చెప్పాలని కోరారు. వృద్దులు, వికలాంగులను పోలింగు బూతుల వరకు తీసుకువెళ్లి ఓట్లు వేయించాలని కోరారు. ప్రతిపక్షాల దుష్ప్రచారాలు ఎప్పటికప్పుడు ఖండించాలని కోరారు. ఈ సమావేశాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ డా. ఎం సుధీర్ కుమార్, వైస్ ఎంపిపి తంగెడ నగేష్, సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, పుట్ట మధు, ఎంపీటీసీ రజని, బిఆర్ఎస్ సీనియర్ నేతలు పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, తంగెడ మహేందర్, మల్లయ్య, పిట్టల మహేందర్, సాతూరి వెంకన్న, చిట్టి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రవీంద్ర ప్లే స్కూల్లో బాలల దినోత్సవ వేడుకలు



**జగిత్యాల నవంబర్ 15 (ప్రజామంటలు):** పట్టణంలోని స్థానిక రవీంద్ర ప్లే స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాల నిర్వాహకులు సుమన్ రావు, కిషన్ మరియు పాఠశాల డైరెక్టర్స్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు మరియు వివిధ దేవతలు స్వాతంత్ర సమరయోధులు మరియు కార్టూన్ పక్షులు, జంతువుల వంటి వివిధ వేషధారణలు మరియు చిన్నారులు రోడ్ సేఫ్టీ మరియు రైతు ప్రాముఖ్యతను గురించి చేసిన నాటికలు పోషకులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్సు బి. శ్రీధర్ రావు, బి. హరిచరణ్ రావు, కే. సుమన్ రావు, జె. రాజు, జె. మౌనిక, కే కిషన్ లతో పాటు పోషకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**ఎల్కతుర్తి నవంబర్ 15 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలోని గోలి రాజేశ్వరరావు మాజీ సింగల్ విండో చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో 150 మందితో కాంగ్రెస్ లో చేరిక ముదిరాజ్ కులానికి చెందినవారు 58 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గొల్ల కురుమలు సంఘానికి చెందినవారు 32 మంది కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. గౌడ కులస్తులు 20 మంది వరకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఎస్సీలు 40 మంది వరకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రజకులు 20 మంది వరకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు ఎల్కతుర్తి మండలం బాఉపేట గ్రామానికి చెందిన గౌడ కులస్తులు ఇతర కులస్తులు యువకులు 50 మంది వరకు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మీరు అంతా కృషి చేయాలని అధికార పార్టీని గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ విజయకేతనం చూడాలని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గోలి రాజేశ్వరరావు మాట్లాడుతూ.... 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎన్నడు లేని విధంగా హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలను నాయకులను యువకులను కోరారు ఒక కార్యకర్త తప్పనిసరిగా నలుగురుతో నాలుగు ఓట్లు వేయించాలని సూచించారు ఇందుకు ప్రతి కార్యకర్త ఆనందం వ్యక్తం చేశారు.

# హుజురాబాద్ మేలిమి బంగారం



### పాడి కౌశిక్ పేరున ఆడియో క్యాసెట్ విడుదల

**జమ్మికుంట (ప్రజామంటలు)**జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా హుజురాబాద్ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి మీద ఉన్న అభిమానంతో మడిపల్లి గ్రామానికి చెందిన నంది అవార్డు గ్రహీత తెలంగాణ ఉద్యమ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు) ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా విడుదల చేశారు. మడిపల్లిలోని ప్రధాన కూడలి వద్ద హుజరాబాద్ మేలిమి బంగారం పాడి కౌశికన్న అంటూ తన సొంత ఖర్చులతో రాయించి, అద్భుతంగా పాడించి, రికార్డింగ్ చేసి కారు, సారు, కెసిఆర్ ను గెలిపించాలని, హుజురాబాద్ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ రాసిన పాటతో గ్రామ ప్రజలంతా స్టెప్పులు వేస్తూ డాన్స్ చేశారు. ఈ పాట విన్న ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సైతం స్టెప్పులు వేస్తూ డ్యాన్స్ లు విశేషం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని రెడ్డి, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, జమ్మికుంట మండలం ఎంపీపీ దొడ్డే మమత, గ్రామ సర్పంచ్ మూగల పరుశరాములు, ఉప సర్పంచ్ సత్య నారాయణ, వార్డు సభ్యులు. హమాలి సంఘం నాయకులు, ఒల్లాల శ్రీనివాస్ గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బండి కుమార్, బండి నాగరాజ్, ప్రదీప్, పసరగొండ శ్రీనివాస్, బిఆర్ఎస్ సైనికులు, అన్ని వర్గాల వేలాది మంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కోహ్లీ 50వ రికార్డు సెంచరీ

### సచిన్ టెండూల్కర్ రికార్డ్ బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ




**ముంబై నవంబర్ 15 (ప్రజామంటలు):** విరాట్ కోహ్లీ వన్డే క్రికెట్లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. ముంబైలో న్యూజిలాండ్‌తో జరుగుతున్న వరల్డ్ కప్ సెమీస్‌లో విరాట్ కోహ్లీ సెంచరీ చేసి కెరీర్లో 50వ శతకం పూర్తి చేశాడు. విరాట్ 106 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్సర్ సహాయంతో 100 రన్స్ చేసి సెంచరీ సాధించాడు. ఈ సెంచరీతో వన్డేల్లో సచిన్ పేరిట ఉన్న అత్యధిక శతకాల (49) రికార్డును విరాట్ బద్దలకొట్టాడు.

# ప్రజల మొహాల్లో ఆనందం కోసమే బిఆర్ఎస్ పని చేస్తుంది

### హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట నవంబర్ 15 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర రథసారధి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిందే తెలంగాణ ప్రజల మొహాల్లో ఆనందం చూడడానికని హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి గ్రామాల్లో ఆయన ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు నుంచి నేటి వరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ముఖంలో ఆనందం చూస్తుంది అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతులకు 24 గంటలు కరెంటుతో పాటు రైతు రుణమాఫీ చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. రైతు పెట్టుబడి సాయం కోసం రైతుబంధు ఇచ్చి ఆదుకున్నారని, పంట పండిన ప్రతి గింజనుకొంటూ వారం రోజుల్లోపు రైతులే ఎకౌంట్లో డబ్బులు జమ చేసి వారికి ఏ ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్న గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు. గత 20 సంవత్సరాలుగా ఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఉప ఎన్నికల కష్టకాలంలో కూడా గెలిపిస్తే కనీసం రెండున్నర సంవత్సరాలు గా ఒక్కసారి కూడా నియోజవర్గానికి రాకపోవడం బాధాకరమన్నారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదు సంవత్సరాలలోపు హుజురాబాద్ ను సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ మరోసారి పేద ప్రజల కోసం మేనిఫెస్టో రూపొందించారని, ఈ మేనిఫెస్టో పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయన్నారు. మేనిఫెస్టోలో సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 3000 రూపాయలు అందించడంతో పాటు ఆరోగ్యశ్రీని 15 లక్షల పెంచుతామని అన్నారు. దీంతోపాటు ప్రతి కుటుంబానికి కెసిఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అనే పథకం తో 5 లక్షల ఉచిత బీమా అందిస్తూ గ్యాస్ సిలిండర్ ని కూడా 400 కి అందించనున్నామని అన్నారు. అలాగే రైతుబంధును కూడా 16 వేలకు పెంచుతామన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఇంటికి ఇకపై అన్నపూర్ణ పథకం ద్వారా సన్న బియ్యం అందజేస్తామన్నారు. మడిపల్లి గ్రామంలో శివాలయం, దుర్గామాత ఆలయం తో పాటు మరికొన్ని అభివృద్ధి పనులు చేపడతారని అన్నారు. చెల్పూర్ నుంచి మొండికుంట వరకు వరద కాలువ నిర్మాణం కోసం రెండు కోట్ల కేటాయిస్తామన్నారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ లతోపాటు గ్రామ సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు.



prajamantalau daily pages (16-11)_times of varha main (13-2).qxd 11/16/2023 12:42 AM Page 5



# సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల నవంబర్ 15 (ప్రజామంటలు):** సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా విధులు నిర్వహించాలని మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీం లకు జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ఎన్నికల కమీషన్ పరిశీలకులతో కలిసి కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల మాడల్ కోడ్ కండక్ట టీం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు టీం లోని అధికారులు వారి విధులను సాధారణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలన్నారు.

ఓటర్లను ప్రభావితం చేసే వారి పట్ల నిఘా ఉండాలని, ఓటర్లను భయ భ్రాంతులకు గురి కాకుండా యం.సి.సి. టీం లు పర్యవేక్షిం చాలన్నారు. క్షేత్ర స్థాయిలో టీం లకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం సాధా రణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, జగిత్యాల, ధర్మపురి సాధారణ పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర, వ్యయ పరిశిల కులు షీల్ ఆశిష్, వివిధ నోడల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్, యం.సి.సి. టీం లు, తదితరులు పాల్గొన్నారు.

# జిలుగులలో కాంగ్రెస్ పార్టీ జోరుగా ప్రచారం



**ఎల్కతుర్తి నవంబర్ 15 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థిని చూసి ఓటు వేయాలని తెలిపారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీలుగుల గ్రామ సర్పంచ్ చల్ల మల్లారెడ్డి పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, మాజీ అధ్యక్షులు సంతాజి, సీనియర్ నాయకులు పాక రమేష్, దూలం సురేష్, మండ సుమన్ గౌడ్, శనిగరం వెంకటేష్, గూడెల్లి నవీన్, శ్రీకాంత్, గొడిశాల నరేష్, మాజీ సర్పంచ్ రావుల రమేష్, రావుల గుండయ్య, గూటం జోగి రెడ్డి, తంగళ్ళపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్‌లో బాలల దినోత్సవ వేడుకలు



**జగిత్యాల నవంబర్ 15 (ప్రజామంటలు):** బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బృందం వారు వారి అధ్వర్యంలో మిచ్చమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆవాసంలో ఆశ్రయం పొందుతున్న పిల్లలతో కలిసి బాలల దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు కోట శివకుమార్ మాట్లాడుతూ.... బాలల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది కోవిడ్ తో అనాధలైన అనేకమంది చిన్నారులకు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా విద్య మరియు వసతి కల్పిస్తున్నామని అన్నారు. ఓటరికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.... అవాసంలోని ప్రతి విద్యార్థి బాగా చదువుకుని వృద్ధిలోకి రావాలి అని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్ లు పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఛైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు కోట శివకుమార్ , కొంద్ర రాజ్ కుమార్, ఓటారికారి శ్రీనివాస్, నీలగిరి విజయలక్ష్మి మరియు అవాసం ఇంచార్జ యం. రాజేశ్ సిబ్బంది పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ 'ఉచిత క్యాన్సర్ మెగా మెడికల్ క్యాంపు'

## సర్దార్ పటేల్ కాలేజీలో 2 రోజుల శిభిరం




**సికింద్రాబాద్ నవంబర్ 15 (ప్రజామంటలు):** బంజారాహిల్స్ రోటరీక్లబ్ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల క్యాన్సర్ నిర్ధారణ, హెల్త్ చెకప్ మెగా మెడికల్ క్యాంపు బుధవారం పద్మారావు నగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీలో ప్రారంభమైంది. ఎం.ఎన్.జే ఆసుపత్రి వైద్యులు ఈసందర్భంగా క్యాంపుకు వచ్చిన 400 మందికి ఉచితంగా క్యాన్సర్ పరీక్షలతో పాటు కంటి, డెంటల్, హెల్త్ చెకప్ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎన్. హేమలత, బంజారాహిల్స్ రోటరీక్లబ్ ప్రెసిడెంట్ మాదాసు దుర్గా ప్రసాద్, మెంబర్స్ పాటిబండ్ల డా. అనిత, సవిదా నాయుడు తో పాటు డాక్టర్లు పి. మధుసూదన్, డా. సౌభాగ్య, సాయికుమార్, సౌధమిని, డా. శంకర్ , తిరుమల్, మరుబోడ్జి కెజియా, జీవైడీ పాథలాజికల్ ల్యాబ్ మెడికల్ టీమ్ పాల్గొన్నారు. ఈ శిబిరం నేడు గురువారం కూడ కొనసాగనుంది. ఈ అవకాశాన్ని సమీప ప్రాంతాల్లోని ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు.

# బెదిరింపులు, దౌర్జన్యాలకు త్వరలో ముగింపు

## సనత్ నగర్ బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి



**సనత్ నగర్ నవంబర్ 15 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల బెదిరింపులు, దౌర్జన్యాలకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని బీజేపీ అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి అన్నారు. బుధవారం కార్పొరేటర్లు చీర సుచిత్ర, కొంతం దీపికతో పాటు ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకులతో కలిసి ఆయన మినర్వా కాంప్లెక్స్, ఎస్డీ రోడ్, కలాసిగూడా, బర్దన్ కాంపౌండ్, సోమసుందరం వీధి, పార్కులేన్ తదితర ప్రాంతాల్లో ఇంటింటికి తిరుగుతూ బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత తొమ్మిదిన్నర ఏళ్లుగా నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు, వారి బంధుగణం కబ్జాలు, దౌర్జన్యాలు, పెరిగిపోయాయని వాటిని ఇంకా భరించే స్థితిలో ప్రజలు ఇప్పుడు లేరని అన్నారు. పాదయాత్రలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ఆదరిస్తూ, నీరాజనాలు పలుకుతూ తనను నజెండాను. ఎగురవేయడం ఖాయమన్నారు. అభివృద్ధి చేశామని గొప్పలు చెబుతున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కు నియోజకవర్గంలో సమస్యలు కనిపించడం లేదన్నారు. ఎక్కడకు వెళ్లినా డ్రైనేజీ, మంచి నీళ్లు, రోడ్ల సమస్యలు ప్రజలు చెబుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు ఆకుల ప్రతాప్, నాయకులు చీర శ్రీకాంత్, దయానంద్, ఎమ్మార్ బాలకృష్ణ, సికే నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పుష్ప విలాసం

తీరొక్క పువ్వు తీరిక చేసుకొని బయలెల్లినయి
ఇల్లు కదిలి అడవి వదిలి అమ్మ బాట పట్టి నయి
తెలంగాణ పల్లె పల్లె కు ఆగమాగ మచ్చినయి
గుమ్మ డ మ్మ గౌరమ్మ గా అవతార మెత్తె
తంగేడ మ్మా పసిడి బొమ్మ తణుకు లీనే
గునకమ్మ గున గున వచ్చి తెలుగు తెలుపు శోభ ను తెచ్చే
భీరమ్మ బిర బిర వచ్చె భీరి పోయి చూసే. ఆడ పడచులకు పసుపు పారాణి పెట్టే
తామరమ్మ ఒంపు సొంపుల సొగసు ఒలుక బోస్తు స్వచ్ఛతను పంచే
కలువ రేకుల కట్లమ్మ రుగు పరుగున రానే వచ్చే నీలి రంగులు అద్దె
గన్నేరమ్మ గళ్ళు గళ్ళున ఏతెంచే ఇంటింట బొట్టు పెట్టే పూరెమ్మల తో కలిసే
మల్లెలమ్మ వడి వడి గా వచ్చే పిండి వెన్నెల తెచ్చే పరిమళం చిలికించె
బంతి వచ్చే చామంతి వచ్చే అందమైన అలంకరణ ఇచ్చే
పూలమ్మ ల ముద్దు గుమ్మల మేళవింపే బతుకమ్మ అదే పుత్తడి బొమ్మ
ఆడ పడచుల ముస్తాబులు.. చీకటి వెలుగుల మతాబులు
ఉయ్యాల జంపాల పాటలు ..పువ్వుల నవ్వుల జాతర మేళా
పుష్కరాల సంబరాల కుంభ మేళా.. జమ్మి చెట్టు పిలువ పాల పిట్ట వచ్చే
బతుకమ్మ ఆడ తెలంగాణ తల్లి వచ్చే
పూల సంస్కృతి మార్మోగే ఆటలు.. జగమును ఊపిన బతుకమ్మ పాటలు
ఖండాంతరాలు దాటిన తెలంగాణం.. బతుకమ్మ పండుగే ఆడ పడచుల ప్రాణం

రచన: పూసాల సత్యనారాయణ, 9000792400
హైదరాబాద్

# ఘనంగా యమద్వితీయ వేడుకలు

(రామ కిష్టయ్య సంగన భట్ల)



**ధర్మపురి నవంబర్ 15 (ప్రజామంటలు):** ప్రాచీన సాంప్రదాయాలకు నెలవైన ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురిలో యమ ద్వితీయ పర్వదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. యమ ద్వితీయ సందర్భంగా మహా అభిషేక ఆయుష్యసూక్తం, యమ సూక్తమంత్రం,. పురుష సూక్తం ప్రత్యేక పూజాదికాలను, అనంతరం జ్వరహార స్తోత్రము, ఆయుష్య హెూమం, రోగ నివారణ సూర్యములచే పంచామృత అభిషేక యమాష్టక పఠనం, హారతి, మంత్రపుష్ప, తీర్థ ప్రసాద వితరణాది ప్రత్యేక కార్యక్రమాలను దేవస్థానం పక్షాన నిర్వహించారు. దేవస్థానం ఎసి, ఈఓ శ్రీనివాస్, పునరుద్ధరణ కమిటీ సభ్యుల మార్గదర్శకత్వంలో, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశ్ శర్మ, ముత్యాల శర్మ, అర్చక పౌరోహితులు బొజ్జా రాజ గోపాల్, వంశీ, కళ్యాణ్, ప్రదీప్, ఆధ్వర్యంలో ఆకాల మృత్యు రాహిత్యానికి, దీర్ఘ ఆయువుకై ప్రత్యేకంగా గోత్రనామాదులతో ఆయుష్యసూక్త యుక్త పూజలను నిర్వహించగా, పవిత్ర గోదావరి నదిలో ఉదయాత్పూర్వం నుండి మంగళ స్నానాలు ఆచరించిన భక్తులు విశేష పూజాధి కాలలో పాల్గొని తరించారు. అపమృత్యు, పీడా నివారణకై యమ గండా దీపానికి దీనికి నూనె పోసుకున్నారు.

### సంప్రదాయాచరణ:

శార్తీక శుక్ల విదియను "కాంతి ద్వితీయ, పుష్ప ద్వితీయ, యమ ద్వితీయ, అని పిలుస్తారు. క్షేత్రంలోని స్థానికులు వంశ పారం పర్య సాంప్రదాయాచరణలో భాగంగా ఏడాదికో మారు అరు చెందే భగినీ హస్త భోజనానికి విశేష ప్రాధాన్యతచ్చే క్రమంలో ఈ సందర్భంగా సోదరులు, తోబుట్టువుల ఇళ్ళకు ఆహ్వానిం పబడి, కానుకలను స్వీకరించి పండగ జరుపుకున్నారు.

### కార్తీక దామోదరునికి పూజలు:

కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక శుక్లపక్ష ద్వితీయ నాడు క్షేత్రం భక్తజన సంద్రమైంది. ఉదయాత్పూర్వం ఆలయ అర్చకులు మంగళ వాద్యాలతో దేవ స్థానం నుండి గోదావరికి వెళ్ళి, పవిత్ర నదీ జలాలను తెచ్చి, స్థానిక ఇల వేల్పులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజ, ప్రసన్నాం జనేయ, శ్రీరామలింగేశ్వరా లయాలలో ఉదయం ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు కంకుమార్చనలు, నిత్య కళ్యాణా కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణాసక్తులైన భక్తులు ప్రత్యేక పూజాదికాలలో పాల్గొన్నారు. శ్రీవేణుగోపాల, శ్రీవేంకటేశ్వర అలయాల మధ్యగల ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలోన రించారు. భక్తిపారవశ్యులైన ముత్తయిదువలు ఉసిరిక చెట్టుచుట్టూ సనాత ఆచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. విష్ణు అర్పణగా వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక చండీ ప్రదక్షిణలను ఆదరించారు.

### ఉప్పొంగిన భక్తి పారవశ్యం:

హరిహర స్వరూపమూ, హరిహరాదులకు ప్రియమైన కార్తీక మాస సందర్భంగా, ప్రత్యేకించి శివకేశవుల సన్నిధి, భక్తుల పాలిటి పెన్నిధిగా పేరెన్నికగన్న హరి హర క్షేత్రమైన ధర్మపురి పట్టణంలో బుధ వారం భక్తి పారవశ్యం పొంగి పొర్లింది. క్షేత్రంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్సవాలలో అంతర్భాగంగా, యమ ద్వితీయగా వినుతి కెక్కిన కార్తీక శుద్ధ ద్వితీయ పర్వదినమైనందున రాష్ట్రం నలుమూలల నుండే గాక, రాష్టేతర సుదూర ప్రాంతాల నుండి ఏతెంచిన భక్తులు గోదావరి స్నానాదులు ఆచరించారు. ఉదయాత్పూర్వం నుండే పిల్లా పాపలను చంకల్లో ఎత్తుకుని, భక్తిపరవశులై పరి సరాలను మైమరచి, తరతరాల వారసత్వ ఆచార నేపథ్యంలో క్షేత్రానికి అరుదెంచి, పవిత్ర గోదావరినదిలో మంగళ స్నానాలను ఆచరించి, ప్రత్యేక పూజాదులలో పాల్గొని, అనంతరం దైవ దర్శనాలకై బారులు తీరి వివిధ ఆలయాల ముందు వేచి యున్నారు. దేవస్థానంలో ప్రత్యేక పూజాదులలో పాల్గొని మొక్కులు చెల్లించు కున్నారు. దేవస్థాన ఈఓ శ్రీనివాస్ ఆస్థాన వేదపండితులు రమేశ్ శర్మ. ముత్యాల శర్మ, దేవస్థానం సూపరింటెండెంట్ కిరణ్, సీ. అ. శ్రీనివాస్, కమిటీ సభ్యులు, వివిధ ఆలయాల అర్చకుల ఆధ్వర్యంలో, దేవస్థానం సిబ్బంది పర్యవేక్షణలో ప్రత్యేక అర్చనలు గావించగా, భక్తులు తన్మయత్వంతో భాగస్వాములై, కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో తనివితీరా వీక్షించి తరించారు. అనూహ్య రీతిలో క్షేత్రానికి ఏతెంచిన భక్తులకు దేవస్థానం పక్షాన ఏర్పాట్లు చేశారు.

# బిజీగిర్ షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన వొడితల ప్రణవ్



**జమ్మికుంట నవంబర్ 15 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జమ్మికుంట మండలం బిజిగిరిశేరిఫ్ దర్గాలో ముస్లిం సోదరుల నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనలో హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు పాల్గొని షాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు చేశాడు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలని, కెసిఆర్ నిరంకుశ పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించాలని కోరుకున్నట్లు తెలిపాడు. ఈ కార్యక్రమంలో బిజిగిరి షరీఫ్ దర్గా కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఇగ్బాల్ పాషా, దర్గా కమిటీ కార్యనిర్వాహక సభ్యులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

## ఇద్దరి పై కేసు నమోదు చేసిన ఎక్సైజ్ సిఐ అక్బర్ హుస్సేన్



**జమ్మికుంట నవంబర్ 15 (ప్రజామంటలు):** తెలంగాణ సాధారణ ఎన్నికల కోడ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా జమ్మికుంట నుండి మద్యం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట ఎక్సైజ్ సీఐ అక్బర్ హుస్సేన్ తెలిపారు ఈ సందర్భంగా సిఐ అక్బర్ హుస్సేన్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో వాహనాల తనిఖీలు చేస్తుండగా వీణవంక మండల్ పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాళ్లపల్లి స్వామి, రాపర్తి రవి అనే ఇద్దరు వ్యక్తులు అక్రమంగా 210 మద్యం సీసాలు తరలిస్తుండగా వాటిని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యం విలువ 26,730 రూపాయలు ఉంటుందని తెలిపారు. తనిఖీలో ఎస్ఐలు రమాదేవి, కబీర్దాస్ హెడ్ కానిస్టేబుల్ ఐలయ్య, కానిస్టేబుల్ మహేష్, పద్మావతి, శైలజ, రేణుక పాల్గొన్నారు.

# నామినేషన్ ఉపసంహరించుకున్న అభ్యర్థులు

**ధర్మపురి నవంబర్ 15 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజక వర్గం నుంచి నామినేషన్ దాఖలు చేసిన 18 మంది ఎమ్మెల్యే అభ్యర్థులలో నామినేషన్ల ఉపసంహరణ గడువు చివరి రోజు బుధ వారం ముగ్గురు ఉపసంహరించుకున్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలను దాఖలు చేసిన అనంతుల లక్ష్మణ్, దేవి అంజలి, రాయిల్ల రవి కుమార్ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు మొత్తం 15 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారనీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ దివాకర తెలిపారు.



# గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత బిఆర్ఎస్ ది





హుస్నాబాద్ నవంబర్ 15 (ప్రజామంటలు): హుస్నాబాద్ మండలంలోని జిల్లెల్లగడ్డ, వంగరామయ్యపల్లి, బల్లు నాయక్ తండ, మీర్జాపూర్, పోతారం (ఎస్), నాగారం, ఉమ్మాపూర్, మహమ్మదాపూర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని అలాగే హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించాలని, ప్రజలందరూ ఆశీర్వాదం తనపై ఉండాలని సతీష్ కుమార్ అన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన నుండి ఇప్పటివరకు గిరిజనులను ఏ పార్టీ పట్టించుకోలేదని, కేసిఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని అలాగే ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, రైతుబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్లు, ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు, మిషన్ కాకతీయ ద్వారా చెరువుల మరమ్మత్తులు, గ్రామ గ్రామానికి రోడ్లు, అంతర్గత రోడ్లు, మురుగునీటి కాలువలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, నియోజకవర్గంలో 16విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మించుకొని ఇళ్లకు, వ్యవసాయ మోటర్లకు నాణ్యమైన 24 గంటల కరెంటు అందిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ 2023 మేనిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు వివరించి, ప్రతిపక్ష పార్టీల నాయకుల కలబొల్లి మాటలు నమ్మవద్దని మంచి చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరొకసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎంపిపి లకావత్ మానస, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడవెల్లి శైలజ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సతీశన్నను గెలిపించండని సతీష్ బాబు సోదరి 'వొడితల స్వాతి' ప్రచారం





ఎల్కతుర్తి నవంబర్ 15 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలం వల్బాపూర్, దండేపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ సోదరి వొడితల స్వాతి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయాలని, సతీష్ కుమార్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి బీఆర్ఎస్ కరపత్రాలు అందజేస్తూ.. ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వొడితల స్వాతి మాట్లాడుతూ.... ఎమ్మెల్యే సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసారని, అందరికి ఎప్పుడు అందుబాటులో ఉంటూ మంచినేతగా పేరుతెచ్చుకున్నారని అన్నారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం సిఎం కేసీఆర్ నాయకత్వంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని అన్నారు. ఈ ప్రచారంలో వొడితల కుటుంబ బంధు మిత్రులు పాల్గొన్నారు.

# గండి హనుమాన్ చెక్ పోస్టు ఆకస్మిక తనిఖీ

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచనలు**




జగిత్యాల ఇబ్రహీంపట్నం నవంబర్ 15 (ప్రజామంటలు): ఇబ్రహీంపట్నం స్టేషన్ పరిధిలోని గండి హనుమాన్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ నుఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు చెక్పోస్టులు కీలకపాత్ర వ్యవహరిస్తాయని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 09 అంతర్ జిల్లా బోర్డర్ చెక్ పోస్టు లో సాయుధ బలగాలతో కూడిన పహారాతో పకడ్బందీగా 24 వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని జిల్లా లోనికి అక్రమ మార్గంలో ఎటువంటి మద్యం, డబ్బు, ప్రజలను ప్రలోభ పెట్టే వస్తువులను జిల్లాకు రాకుండా వివిధ శాఖల సమన్వయంతో 24 గంటల పర్యవేక్షణలో చెక్ పోస్టు ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వాహన తనిఖీలు చేసిన వాహన నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించండంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.

# రాజకీయ పార్టీలు అధికార యంత్రాంగానికి సహకరించాలి

## జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష




జగిత్యాల నవంబర్ 15 (ప్రజామంటలు): ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా, నైతికంగా, నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల పరిశీలకులతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... ఓటర్లు భయం లేకుండా, ప్రలోభాలకు లొంగకుండా, వ్యక్తిగత దూషణలకు పాల్పడకుండా నిర్భయంగా ఓటువేసే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లకు వివరించాలని సూచించారు. డబ్బు, మద్యం, బహుమతులు తదితర ఏ రూపేనా తీసుకున్నా, ఇచ్చినా వారిపై ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 30 న జరుగనున్న శాసన సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి శాసన సభ నియోజకవర్గాల ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించే విధంగా జిల్లా యంత్రాంగానికి తోడ్పాటు అందించాలని అన్నారు. జిల్లాలో ఈ నెల 10 వ తేదీ నాటికి 6,99,203 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 3,37,919 పురుషులు, 3,61,254 మంది మహిళలు, 30 మంది ట్రాన్స్ జెండర్స్ ఉన్నారని తెలిపారు. జిల్లాలో 785 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అందులో కోరుట్ల నియోజకవర్గంలో 262, జగిత్యాల నియోజకవర్గంలో 254, ధర్మపురి నియోజకవర్గంలో 269 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వివరించారు. ఓటర్ల జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఉచితంగా, ఇతర పార్టీలకు సంబంధిత ధర చెల్లించినచో జాబితాను అందజేస్తామని తెలిపారు. పోలింగ్ సామాగ్రి పంపిణి, రిసెప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. సువిధ యాప్ ద్వారా రాజకీయ పార్టీలు ప్రచార, ఇతర అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సి-విజిల్ యాప్ రాజకీయ పార్టీ ల ప్రతినిధులు, అభ్యర్థులు ప్రతీ ఒక్కరు డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రచార కరపత్రాలు, పోస్టర్లు, స్టిక్కర్లు, ఫ్లెక్సీలు, తదితర ప్రచారానికి సంబంధించిన వాటికీ మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటి ముందస్తు అనుమతి పొందాలని తెలిపారు. జిల్లాలో మొత్తం 64 నామినేషన్లు రావడం జరిగిందని, ఇందులో కోరుట్లలో 25, జగిత్యాలలో 21, ధర్మపురిలో 18 నామినేషన్లు రావడం జరిగిందని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గంలో పలు కారణాల వల్ల 5 నామినేషన్లు రిజెక్ట్ కావడం జరిగిందని, ఒక నామినేషన్ అభ్యర్థి ఉపసంహరించుకోవడం జరిగిందని, జగిత్యాలలో 2 నామినేషన్లు పరిశీలనలో తొలగించడం జరిగిందని వివరించారు. పార్టీ ల ప్రతినిధులకు కరదీపికలను ప్రవర్తన నియమావళి, తదితర ఎన్నికలకు సంబంధించిన పుస్తకాలను అందించడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు ఖర్చుల వివరాలను ఏరోజుకు ఆరోజు రిజిష్టర్ లో నమోదు చేసుకోవాలని, 10 వేల రూపాయల లోపు లావాదేవీలను నగదుగాను, 10 వేలకు రూపాయలకు మించి జరుపు లావాదేవీలను డిజిటల్ పద్దతిలో నిర్వహించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు వారికి సంబంధించిన క్రిమినల్ కేసుల వివరాలను ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా 3 సార్లు తప్పనిసరిగా ప్రకటనలు ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో 221 మంది సర్వీస్ ఓటర్లకు ఈ టి పిబి ఎస్ రూపంలో పంపడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఫారం -12 ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. 80 ఏళ్లకు పైబడిన వయో వృద్ధులకు, 40 శాతం పైబడిన దివ్యాంగులకు ఇంటి నుండే ఓటింగ్ సౌకర్యం కల్పించేందుకు ఫారం -12 డి ద్వారా సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఓటరు సమాచార పత్రాలను ఓటరు గైడ్ లను నేటి నుండి ఈ నెల 25 వరకు బూత్ స్థాయి అధికారుల ద్వారా పంపిణి చేస్తూ ఆయా ఓటర్ల సంతకాలను రిజిష్టర్లో తీసుకోవడంతో పాటు ఆ ఇంటిలో ఓటర్ల వివరాలు, మరణించిన, శాశ్వతంగా వెళ్ళిపోయినా వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులకు ఏమైనా ఫిర్యాదులు చేయదలిస్తే 1950, టోల్ ఫ్రీ నెంబర్ 18004257620, సి-విజిల్ యాప్ ద్వారా చేయవచ్చని తెలిపారు. కోరుట్ల నియోజకవర్గం సాధారణ పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా మాట్లాడుతూ.... ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏమైనా సమస్యలుంటే తెలియజేయాలన్నారు. జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి జిల్లా యంత్రాంగం ఎన్నికల విధులను నిర్వహిస్తున్నదని, ఏదైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే తెలియజేయవచ్చని అన్నారు. వ్యయ పరిశీలకులు షీల్ ఆశిష్ మాట్లాడుతూ అభ్యర్థి ప్రచారానికి సంబంధించిన ఖర్చుల వివరాలను నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో నోడల్ అధికారులు సుధీర్, రఘువరన్, శ్రీనివాస్, భీమ్ కుమార్, మాస్టర్ ట్రైనర్ తిరుపతి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్రిషలో సుమన్ ప్రధాన పాత్ర

ఇటీవల పాటల రికార్డింగ్‌తో తన తాజా చిత్రం 'త్రిష' కు శ్రీకారం చుట్టినట్లుగా చెప్పుకొచ్చిన యువ దర్శకుడు ఆర్.కె.గాంధీ. చిత్రాన్ని కూడా ఆ వెంటనే లైన్‌లోకి తెచ్చేశారు. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్‌ని ప్రారంభించినట్లుగా తాజాగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. సీనియర్ ఎన్టీఆర్ తరువాత దేవుళ్ళ పాత్రలు పోషించడంలో తనకు తానే సాటి అని నిరూపించుకున్న సీనియర్ హీరో సుమన్ ఈ చిత్రంలో దైవాంశ సంభూతుడిగా ప్రధానపాత్రలో నటిస్తున్నారు. 'సంభవామి యుగే యుగే' అనేది ఈ చిత్రానికి ట్యాగ్‌లైన్. హైదరాబాద్ శివారు మియాపూర్‌లో ప్రత్యేకంగా వేసిన సెట్‌లో సుమన్‌పై కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లుగా తెలుపుతూ మేకర్స్ కొన్ని ఫొటోలను విడుదల చేశారు. ఈ ఫొటోలలో హీరో సుమన్‌ని చూస్తుంటే.. ఆయన కెరీర్‌లో ఇది మరో వైవిధ్యభరిత చిత్రమనేది తెలుస్తోంది. అలాగే దేవుని సన్నిధిలో ఓ పవర్‌ఫుల్ పాటని చిత్రీకరిస్తున్నట్లుగా కూడా అర్థమవుతోంది. స్నేహాలయం క్రియేషన్స్- బి.ఆర్ మూవీస్ పతకాలపై రవీంద్ర బూసం - ఈశ్వర్ నాగనాథ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. కిరణ్ కుమార్ గుడిపల్లి సమర్పిస్తున్నారు. హనుమంత రాయప్ప లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. కర్ణాటకలో కూడా కొన్ని కీలక సన్నివేశాలను ఈ సినిమా కోసం షూట్ చేయనున్నారని తెలుస్తోంది.



# యానిమల్ ప్రమోషన్‌లో రణ్‌బీర్ బాలయ్యతో అన్‌స్టాపబుల్ ఎపిసోడ్

బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్‌కపూర్ ప్రస్తుతం యానిమల్ సినిమాతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. అర్జున్ రెడ్డి, కబీర్ సింగ్ ఫేం సందీప్ రెడ్డి వంగా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో హిందీతోపాటు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో డిసెంబర్ 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. తాజాగా రణ్‌బీర్‌కపూర్, రష్మిక మందన్నా, సందీప్ రెడ్డి టీం అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే షోలో సందడి చేసింది. బాలకృష్ణతో హీరోహీరోయిన్లు ఇద్దరూ కలిసి డ్యాన్స్ కూడా చేశారు. రణ్‌బీర్ కపూర్ ఎంట్రీలోనే ఫ్లూటు జింక ముందు ఊదు, సింహం ముందు కాదు.. డైలాగ్ చెప్పగా సెట్స్ అంతా ప్రశంసలతో ముంచెత్తిందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు రణ్‌బీర్‌కపూర్ తాత రాజ్‌కపూర్, తన తండ్రి ఎన్టీఆర్ గతంలో ఎలాంటి అనుబంధం కొనసాగించేవారో కూడా చెప్పాడట బాలకృష్ణ. ఈ స్పెషల్ ఎపిసోడ్ ఎప్పుడనే దానిపై ఆహా త్వరలోనే క్లారిటీ ఇవ్వనుంది. ఆహాలో స్ట్రీమింగ్ కాబోయే ఈ స్పెషల్ ఎపిసోడ్‌ను చాలా వినోదాత్మకంగా డిజైన్ చేసినట్టు ఇప్పటివరకు నెట్టింట వైరల్ అవుతున్న స్టిల్స్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రంలో బాబీ డియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. పవర్ ఫుల్ గ్యాంగ్‌స్టర్ డ్రామా, బలమైన ఫ్యామిలీ ఎమోషన్స్‌తో సూపర్ థ్రిల్ అందించేలా యానిమల్ ఉండబోతుందని ఇప్పటివరకు విడుదల చేసిన రషెస్ చెబుతున్నాయి. యానిమల్ చిత్రాన్ని భూషణ్ కుమార్, ప్రణయ్ రెడ్డి వంగా, కృషన్ కుమార్, మురద్ ఖేతని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన నాన్న నువ్ నా ప్రాణం లిరికల్ సాంగ్‌తోపాటు మిగిలిన రెండు పాటలకు మంచి స్పందన వస్తోంది. తండ్రీకొడుకులైన అనిల్ కపూర్-రణ్‌బీర్ కపూర్ మధ్య వచ్చే సన్నివేశాలతోఎమోషనల్ టచ్‌తో సాగుతున్న ఈ పాట అందరినీ భావోద్వేగానికి గురి చేస్తుందని విజువల్స్ చెబుతున్నాయి.

# వెబ్ సీరిస్ ధూతలో నాగచైతన్య

**ప్రమోషన్ కార్యక్రమాలతో బిజీ**




అక్కినేని నాగేశ్వరరావు మనవడిగా.. నాగార్జున కొడుకుగా నట వారసత్వాన్ని సక్సెస్‌ఫుల్‌గా కొనసాగిస్తున్నాడు నాగచైతన్య. సినిమా సినిమాకు కొత్తదనంతో కూడిన కథలను ఎంచుకుంటూ యాక్టర్‌గా తనను తాను మరింత నిరూపించుకునేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉండే హీరోల్లో టాప్‌లో ఉంటాడు చైతూ. ప్రస్తుతం నాగచైతన్య చందూమొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమాతో బిజీగా ఉన్నాడు.తాజాగా నాగచైతన్య నుంచి రెండు అప్‌డేట్స్ ఇప్పుడు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాయి. అవేంటంటే విక్రమ్ కే కుమార్ దర్శకత్వంలో నటించిన వెబ్ ప్రాజెక్టు ధూత. ఈ మూవీ డిజిటల్ స్ట్రీమింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ధూత తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో అమెజాన్ ప్రైమ్‌లో డిసెంబర్ 1న స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో బిజీ అయిపోయాడు చైతూ. ప్రమోషన్స్‌లో భాగంగా నాగచైతన్య ముంబైలో ల్యాండ్ అయ్యాడు. ఇవాళ ముంబైలో జరుగబోయే ఇండియా వర్సెస్ న్యూజిలాండ్ సెమీ ్గ ÷నైల్ మ్యాచ్‌లో సందడి చేయనున్నాడు చైతూ. స్టార్ స్పోర్ట్స్ తెలుగులో కలుద్దాం.. అంటూ ఓ వీడియోను షేర్ చేశాడు నాగచైతన్య . ముంబై ఎయిర్‌పోర్టులో నుంచి వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ ప్రాజెక్ట్‌లో పార్వతి తిరువొత్తు, ప్రియా భవానీ శంకర్ ఫీ మేల్ లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. ఫిషర్‌మెన్ స్టోరీ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఔఅ23ని పాపులర్ బ్యానర్ గీతాఆర్ట్స్‌పై తెరకెక్కిస్తోంది.

# ఏకీన్ పూర్‌లో వివిధ కులసంఘాల సభ్యులతో సమావేశమైన జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల నవంబర్ 15 (ప్రజామంటలు): త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జువ్వాడి నరసింగ రావును గెలిపించాల్సిందిగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరారు. ఈరోజు కోరుట్ల మున్సిపల్ పరిధిలోని వివిధ కుల సంఘాల సభ్యులతో సమావేశమైన కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీములను వివరించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ వస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రస్తుతం ఎమ్మెల్యే విద్యాసాగరవు కోరుట్ల నియోజకవర్గాన్ని పూర్తిగా వెనక్కి తీసుకెళ్లిన అసమర్థ ఎమ్మెల్యే అని ఇతను కేవలం తన పదవి కాలం అంతా కొడుకుకు టికెట్ ఇప్పించుకోవడం కోసం, పైరవీలకు ఖాదీబోర్డు భూములు అమ్ముకోవడం కోసం, పదవీకాలం పూర్తిగా ఉపయోగించుకొన్నారని ప్రజల అభివృద్ధి కోసం కానీ నియోజకవర్గం అభివృద్ధి కాని పట్టించు కోలేదని ఇలాంటి అసమర్థ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి జువాడి నరసింగ రావును ఎమ్మెల్యేగా గెలిపించాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందని తద్వారా ప్రజలందరికీ మేలు జరుగుతుందని కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాట్పల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటి బన్న రాజేష్, జాగిలం భాస్కర్, రాజేశం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చాలా మంది నటుల కంటే.. విరాట్ కోహ్లీ బెటర్: రణబీర్ కపూర్




ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023 తొలి సెమీ ఫైనల్‌లో భారత్-న్యూజిలాండ్ జట్లు తలపడుతున్నాయి. ముంబైలోని వాంఖడే మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్ చూసేందుకు చాలా మంది సెలెబ్రిటీస్ మైదానంకు వచ్చారు. బాలీవుడ్ హీరో రణబీర్ కపూర్ స్టేడియంకు వచ్చి సందడి చేశారు. మ్యాచ్ ఆరంభానికి ముందు రణబీర్ మైదానంలో స్పోర్ట్స్ నెట్‌వర్క్ వ్యాఖ్యాత జతిన్ సప్రుతో మాట్లాడాడు. ఈ సందర్భంగా విరాట్ కోహ్లీ బయోపిక్‌పై స్పందించాడు.టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ బయోపిక్ మీరు చేయాలనుకుంటున్నారా? అని జతిన్ సప్రు అడగ్గా.. రణబీర్ కపూర్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చారు. కోహ్లీ బయోపిక్‌లో అతడు నటిస్తేనే బాగుంటుందని రణబీర్ అభిప్రాయపడ్డాడు. 'విరాట్ కోహ్లీపై బయోపిక్ తీస్తే.. అందులో కోహ్లీ పాత్రను కోహ్లీనే పోషించాలి. ఎందుకంటే.. విరాట్ చాలా మంది నటుల కంటే మెరుగ్గా కనిపిస్తాడు. కోహ్లీ ఫిట్‌నెస్ కూడా చాలా బాగుంది' అని రణబీర్ కపూర్ చెప్పాడు. అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్ హీరోగా తెరకెక్కిన సినిమా 'యానిమల్'. నేషనల్ క్రష్ రష్మిక మంధాన హీరోయిన్‌గా నటించిన ఈ సినిమా డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. యానిమల్ విడుదల తేదీకి ఇంకా 15 రోజులు గడువు ఉండడంతో మేకర్స్ ప్రమోషన్స్ వేగం పెంచారు. భారీ ఎత్తున చిత్ర యూనిట్ ప్రమోషన్లు చేస్తోంది. ఇందులో భాగంగానే రణబీర్ భారత్-న్యూజిలాండ్ సెమీస్‌లో సందడి చేశాడు.

prajamantalau daily pages (16-11)_times of varha main (13-2).qxd 11/16/2023 12:42 AM Page 7



# బాలీవుడ్‌లో మరో మల్టీస్టారర్

## కరణ్,రణ్‌వీర్, షారూఖ్‌లతో మూవీ



బాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన కాంబినేషన్ తెరపైకి రానుంది. ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాను షేక్ చేస్తున్నది. అదీ కూడా 13 ఏండ్ల తర్వాత ఈ కలయిక జరగనుండడంతో అందరి దృష్టి ఇప్పుడు ఈ ప్రాజెక్టుపై పడింది. ఇంతకు విషయానికి వస్తే బాలీవుడ్ టాప్ డైరెక్టర్ కరణ్ జోహార్ షారుఖ్‌ఖాన్, రణవీర్ సింగ్ కాంబినేషన్‌లో ఓ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ రూపొందనున్నట్లు,త్వరలో సెట్స్ పైకి వెళ్లనున్నట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. 1995లో దిల్‌వాలే దుల్హానియా లే జాయేంగే వంటి ఆల్‌టైమ్ హిట్ సినిమాతో ప్రారంభమైన కరణ్, షారుఖ్ కాంబినేషన్ 2010లో వచ్చిన మై నేమ్ ఇస్ ఖాన్ వరకు నిర్మాతలుగా, గెస్ట్ అప్పియరెన్స్, ప్రత్యేక పాత్రలు, కెమియోలు ఇలా మొత్తంగా 22 సినిమాలకు కలిసి పని చేశారు. అయితే వీటిలో అన్నీ ఫ్యామిలీ చిత్రాలు కావడమే కాక విజయాల శాతం కూడా ఎక్కువే. ఇటీవలే రణ్‌వీర్ సింగ్ అలియా భట్‌లతో రాఖీ ఔర్ రాణి కా ప్రేమ్ కహానీ సినిమాతో హిట్ కొట్టిన కరణ్ ఇప్పుడు ఈ చిత్రంపై దృష్టి పెట్టినట్లు సమాచారం. అయితే తాజాగా వినిపిస్తున్న వార్తల ప్రకారం కరణ్ జోహర్ , షారుఖ్ ఖాన్ కాంబినేషన్‌లో ఈ చిత్రం వారి గత చిత్రాలకు భిన్నంగా ఔట్ అండ్ ఔట్ యాక్షన్‌తో మునుపెన్నడు సిల్వర్ స్క్రీన్‌పై రాని విధంగా తీయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సంవత్సరం పఠాన్, జవాన్ వంటి యాక్షన్ సినిమాలతో మంచి ఊపు మీదున్న షారుఖ్‌తో మరోసారి అలాంటి తరహా చిత్రమే తీయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా ఇప్పటివరకు 10 సినిమాలకు పైగా దర్శకత్వం వహించిన కరణ్ జోహర్ అందులో యాక్షన్ జానర్‌లో ఒక సినిమా కూడా చేయకపోవడం విశేషం. ఈ క్రమంలో ప్రస్తుతం అంతటా యాక్షన్ చిత్రాల ట్రెండ్ నడుస్తుండడంతో కరణ్ కూడా ఆ వైపు టర్న్ తీసుకోని తనకు అచ్చొచ్చిన షారుఖ్ ఖాన్‌తో ఫుల్ లెంగ్త్ హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ సినిమాను తెరమీదకు తీసుకు వస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఓ ప్రధాన పాత్రలో మరో బాలీవుడ్ స్టార్ రణవీర్ సింగ్ నటించనున్నట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి.

## సుమంత్ చిత్రం మహేంద్రగిరి వారాహి



రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతోన్న ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రానికి టైటిల్ ఖరారు చేశారు. రాజశ్యామలా అమ్మవారి నిత్య ఉపాసకులు, విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి సమక్షంలో ఈ చిత్రానికి 'మహేంద్రగిరి వారాహి'అనే టైటిల్‌ని ఫిక్స్ చేశారు. ఈ మేరకు చిత్ర బృందం విశాఖ శారదాపీఠాన్ని సందర్శించింది. హీరో సుమంత్ , హీరోయిన్ మీనాక్షి, చిత్ర దర్శకుడు జాగర్లపూడి సంతోష్.. నిర్మాతలు కాలిపు మధు, ఎం సుబ్బారెడ్డి తదితరులు రాజశ్యామల అమ్మవారి ఆలయంలో పూజలు చేసి, పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములను కలిశారు. రాజశ్యామల అమ్మవారితో వారాహి అమ్మవారికి ఉన్న అనుబంధం గురించి చిత్ర బృందం స్వాత్మానందేంద్ర స్వామిని అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా దర్శకుడు జాగర్లపూడి సంతోష్ మాట్లాడుతూ.. మహేంద్రగిరిలో కొలువుదీరిన వారాహి అమ్మవారి ఆలయం చుట్టూ తిరిగే కథాంశాన్ని ఆధారంగా చేసుకుని ఈ సినిమాను రూపొందిస్తున్నాం. మహేంద్రగిరి వారాహి చిత్రానికి స్వరూపానందేంద్ర స్వామి ఆశీస్సులు తీసుకోవడానికి చిత్రబృందం కలిసి వచ్చాం. రాజశ్యామల ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై చిత్ర నిర్మాణం జరుగుతోంది.. రాజ శ్యామల అమ్మవారు కొలువుదీరిన ఆలయం విశాఖ శారదాపీఠంలోనే ఉన్నందున అమ్మవారి అనుగ్రహం కోసం ఇక్కడకు వచ్చాం. ఈ ఏడాది జూన్ నెలలో షూటింగ్ ప్రారంభించాం, త్వరలో చిత్ర నిర్మాణం పూర్తవుతుంది. 'మహేంద్రగిరి వారాహి' చిత్ర ఇతివృత్తాన్ని స్వరూపానందేంద్ర స్వామికి వివరించి ఆశీస్సులు అందుకున్నామని అన్నారు.

## ఇంజమామ్ మానసిక పరిస్థితి సరిగా లేదు: హర్భజన్ సింగ్



పాకిస్తాన్ మాజీ స్టార్ క్రికెటర్ ఇంజామ్ ఉల్ హక్, హర్భజన్ సింగ్ పై చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. పాకిస్తాన్ తో భారత్ సిరీస్‌లో మౌలానా తారిఖ్ జమీల్ చెప్పిన మాటలు విని హర్భజన్ సింగ్ ఇస్లాంలోకి మారేందుకు సిద్ధమయ్యాడని, అతను ఇస్లాంను కప్పిపుచ్చుకోవాలని అనుకుంటున్నాడని మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇంజమామ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంజమామ్ చేసిన ఈ వ్యాఖ్యలపై హర్భజన్ సింగ్ ఘాటుగానే స్పందించారు. ఇంజమామ్ మానసిక పరిస్థితి సరిగా లేదని, అతన్ని ఎవరైనా డాక్టర్ వద్దకు తీసుకెళ్లాని చెప్పారు. దయచేసి అతడిని డాక్టర్ వద్దకు తీసుకెళ్లండి, అతను తప్పుడు స్టేట్మెంట్స్ ఇస్తున్నాడు, నేను సిక్కును, నేను సిక్కు కుటుంబంలో జన్మించినందుకు సంతోషంగా ఉన్నానని ఆయన వెల్లడించారు. అతను మీడియా ముందు డ్రామాలు ఆడుతున్నారు, అతను ఇలాంటి స్టేట్మెంట్స్ ఎందుకు ఇవాలనుకున్నాడో తెలియదని, అతను ఏమి డ్రింక్ చేస్తాడో, ఏం స్మోక్ చేస్తాడో తెలియని, తాగిన మత్తులో మరుసటి రోజు ఉదయం అతని ఏం గుర్తుండదు అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఓ ట్వీట్ లో హర్భజన్.. తాను ఇండియన్‌గా, సిక్కుగా గర్విస్తున్నా అని పేర్కొన్నారు.




రెడీ అవుతున్న నా సామిరంగా

## సంక్రాంతి బరిలో పలు సినిమాలు

సంక్రాంతికి సినిమాల తాకిడి ఎక్కువ కావడంతో అసలు కొన్ని సినిమాలు నిజంగానే ఆ సమయానికి విడుదల అవుతాయా లేదా అనే అనుమానాలు ఎక్కువగానే వస్తున్నాయి. ఇక కొన్ని సినిమాల షూటింగ్స్ అయితే ఇంకా పూర్తి కాలేదు. ఆ పనులు కూడా సంక్రాంతి లోపు ఫినిష్ అవుతాయా లేదా అనే క్లారిటీ కూడా లేదు. సంక్రాంతి సీజన్ ను వదులు కోవడానికి మేకర్స్ వెనుకడుగు వేయడం లేదు. సంక్రాంతి సినిమాలలో ముందుగా షూటింగ్ ఫినిష్ చేసుకున్న సినిమాలలో సైంధవ్, ఈగల్, హనుమాన్ ఉన్నాయి. ఈ మూడు సినిమాలు అసలు పోటీ నుంచి తప్పుకోవడానికి ఏ మాత్రం ఇష్ట పడడం లేదు. ఇక గుంటూరు కారం, ఫ్యామిలీ స్టార్ సినిమాలు షూటింగ్ బ్యాలెన్ ఎక్కువగానే ఉంది. గుంటూరు కారం అయితే డిసెంబర్ సెకండ్ వీక్ నాటికి షూటింగ్ పూర్తి చేసుకునే విధంగా త్రివిక్రమ్ ప్లాన్ చేస్తున్నాడు. ఇక వేగంగా షూటింగ్ ఫినిష్ చేసుకుంటున్న సినిమాలలో నాగార్జున నా సామి రంగ మొదటి స్థానంలో ఉందని చెప్పవచ్చు. ఈ సినిమా సంక్రాంతిని టార్గెట్ గా పెట్టుకొని రిలీజ్ అవుతోంది. నాగార్జున సంక్రాంతి టైమ్ లో సోగ్గాడే చిన్న నాయన, బంగార్రాజు లాంటి సక్సెస్ లను అందుకున్నాడు. బిన్నీ దర్శకత్వంలో రూపొందుతున్న నా సామి రంగ పూర్తిగా మాస్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రానుంది. ఇక జనవరి 12న ఈ సినిమాను విడుదల చేయాలని అనుకుంటున్నారు. ఇక డిసెంబర్ అయిదుకు నాలుగు పాటలు మినహా మిగిలిన సినిమా అంతా పూర్తి అయ్యే విధంగా దర్శకుడు ఎ÷-లాన్ చేసుకుంటున్నాడు. ఈమధ్య కాలంలో ఏ సినిమా షూటింగ్ కూడా ఈ స్పీడ్ లో కొనసాగ లేదని చెప్పవచ్చు. ఇక సంక్రాంతి ఫెస్టివల్ లో ఈ సినిమాకు మాస్ కంటెంట్ తో పోటీగా కేవలం గుంటూరు కారం మాత్రమే ఉంది. మిగతా సినిమాల కంటెంట్ కాస్త భిన్నంగా ఉన్నాయి. ఇక నా సామి రంగ తప్పకుండా సంక్రాంతి టైమ్ లో క్లిక్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు.

# చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ




వాంఖడే మైదానంలో విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఇప్పుడు వన్డే క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు చేసిన రికార్డు కింగ్ కోహ్లీ పేరిట ఉంది. 2023 ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్‌తో జరుగుతున్న సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో విరాట్ బ్యాట్ నుండి ఈ చారిత్రాత్మక సెంచరీ వచ్చింది. తనను బిగ్ మ్యాచ్ ప్లేయర్ అని ఎందుకు పిలుస్తారో విరాట్ మరోసారి నిరూపించుకున్నాడు. వన్డేల్లో 50వ సెంచరీని కూడా కోహ్లీ ప్రత్యేకంగా జరుపుకున్నాడు. విరాట్ కోహ్లీ తన వన్డే కెరీర్‌లో 50వ సెంచరీ సాధించినందుకు భిన్నంగా సంబరాలు చేసుకున్నాడు. విరాట్ సెంచరీ పూర్తి చేసిన వెంటనే, అతను గాలిలో భారీ జంప్ చేశాడు. దీని తర్వాత, కింగ్ కోహ్లీ మోకాళ్లపై కూర్చున్నాడు, విరాట్‌ను చూస్తుంటే, అతను సచిన్ టెండూల్కర్ అతిపెద్ద రికార్డును బద్దలు కొట్టాడని అతను కూడా నమ్మలేనట్లు అనిపించింది. విరాట్ కూడా స్టాండ్స్‌లో ఉన్న సచిన్‌ను చూస్తూ తల, రెండు చేతులను క్రిందికి వంచి ఆశీర్వాదం తీసుకున్నాడు. క్రికెట్ దేవుడు కూడా లేచి నిలబడి కోహ్లీ ఈ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌ను ప్రశంసించాడు. విరాట్ కోహ్లీ 50వ సెంచరీ నేపథ్యంలో వాంఖడే మైదానంలో ఉన్న ప్రతి ఒక్కరూ సంబరాలు చేసుకున్నారు. విరాట్ సెంచరీ పూర్తి చేసిన తర్వాత, అతని భార్య అనుష్క శర్మ కూడా చాలా సంతోషంగా కనిపించింది. ఆమె కోహ్లీపై ఫ్లయింగ్ కిస్‌ల వర్షం కురిపించింది. విరాట్ కూడా మైదానం మధ్యలో నుంచి అనుష్కకు ఫ్లయింగ్ కిస్ ఇచ్చాడు. ఈ ప్రత్యేక సమయంలో అనుష్క కూడా కాస్త భావోద్వేగానికి లోనైంది.

## ఐశ్వర్యారాయ్‌కు బహిరంగ క్షమాపణలు చెప్పిన అబ్దుల్ రజాక్



బాలీవుడ్ అందాల తార ఐశ్వర్యారాయ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన పాక్ మాజీ క్రికెటర్ అబ్దుల్ రజాక్ ఎట్టకేలకు దిగొచ్చాడు. తోటి క్రికెటర్లు, అభిమానులు, నెటిజన్లు.. ఇలా అందరూ అతనిని తప్పుపట్టడంతో చివరికి క్షమాపణలు చెప్పాడు. అతనితో పాటు షాహిద్ అఫ్రిదీ, ఉమర్ గుల్ కూడా తప్పు జరిగిపోయిందంటూ లెంపలేసుకున్నారు. ప్రపంచకప్‌లో పాక్ క్రికెట్ జట్టు ప్రదర్శనకు సంబంధించి ఓ టీవీ కార్యక్రమంలో పాల్గొన్నాడు అబ్దుల్ రజాక్. అతనితో పాటు పాక్ మాజీ క్రికెటర్లు షాహిద్ అఫ్రిది, ఉమర్ గుల్, సయీద్ అజ్మల్, షోయబ్ మాలిక్, అక్మల్‌తో పాటు పెద్ద ఎత్తున జర్నలిస్టులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అయితే బాబర్ సేన ప్రదర్శనపై మాట్లాడిన రజాక్ అనవసరంగా మధ్యలో ఐశ్వర్యారాయ్ ప్రస్తావన తీసుకొచ్చాడు. ఆమెపై అసభ్యకర రీతిలో జోక్స్ వేశాడు. పక్కనే ఉన్న అఫ్రిదీ, అజ్మల్ రజాక్‌ను ఆపాల్సింది పోయి నవ్వుతూ మరీ చప్పట్లు కొట్టారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. దీంతో ఒక్కసారిగా పాక్ క్రికెటర్లపై విమర్శలు వెల్లువెత్తాయి. స్వయంగా పాక్ మాజీ స్పీడ్‌స్టర్ షోయబ్ అక్తర్ రజాక్ వ్యాఖ్యలను తప్పుపట్టాడు. మహిళలను కించపరిచడం మంచి పద్ధతి కాదంటూ రజాక్‌తో పాటు అఫ్రిది, గుల్‌ను తిట్టిపోశాడు. దీంతో ఇప్పటికే ఉమర్ గుల్, అఫ్రిదీ ఐష్‌పై కామెంట్స్ విషయంలో తప్పు జరిగిపోయిందంటూ లెంపలువేసుకున్నారు. తాజాగా ఈ వివాదానికి మూల కారకుడైన అబ్దుల్ రజాక్ కూడా క్షమాపణలు చెప్పాడు. 'మంగళవారం (నవంబర్ 14) జరిగిన ఓ కార్యక్రమంలో క్రికెట్ కోచింగ్, దాని ఉద్దేశాలను గురించి మాత్రమే మాట్లాడాను. అయితే అనవసరంగా నోరుజారి ఐశ్వర్యారాయ్ పేరును ప్రస్తావించాను. ఇందుకు గానూ ఆమెకు నేను వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నాను. ఎవరి మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశం నాకు లేదు' అని చెప్పుకొచ్చాడు రజాక్. ఇదిలా ఉంటే మహిళలపై అసభ్యకర కామెంట్లు చేయడం అబ్దుల్ రజాక్‌కు ఇదేమి మొదటి సారి కాదు. గతంలో పాక్‌కు చెందిన ఓ మహిళా క్రికెటర్‌పై కూడా ఇలాగే వివాదాస్పద వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచాడు. అప్పట్లో కూడా రజాక్‌ను అందరూ తిట్టేశారు. అయినా ఈ పాక్ ఆల్‌రౌండర్ వైఖరిలో ఏ మాత్రం మార్పు రావడం లేదు.

# వన్డే ప్రపంచకప్ చరిత్రలో రికార్డు

## 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్‌గా రోహిత్ శర్మ

బుధవారం ముంబైలోని వాంఖడే స్టేడియంలో న్యూజిలాండ్‌తో జరుగుతోన్న సెమీఫైనల్ మ్యాచ్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే ప్రపంచకప్ చరిత్రలో 50 సిక్సర్లు బాదిన తొలి బ్యాటర్‌గా నిలిచాడు. హిట్‌మ్యాన్ ఈ మ్యాచ్‌లో ఐదో ఓవర్‌లో పేసర్ ట్రెంట్ బౌల్ట్‌లో సిక్స్‌తో క్రిస్ గేల్ 49 సిక్సులను బ్రేక్ చేసి, సరికొత్త రికార్డ్ లిఖించాడు. రోహిత్‌కి ఇది మూడో ప్రపంచకప్. దీనికి ముందు, హిట్‌మ్యాన్ 2015, 2019 %ాణ×% ప్రపంచకప్‌లో కూడా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించాడు. గ్లెన్ మాక్స్‌వెల్ (43), ఏబీ డివిలియర్స్, డేవిడ్ వార్నర్ (37) ప్రపంచ కప్‌లో సిక్స్-హిటర్ల లిస్ట్‌లో టాప్-5 లిస్ట్‌లో ఉన్నారు.

ప్రపంచ కప్‌లలో అత్యధిక సిక్సర్లు కొట్టిన ప్లేయర్లు..

50 రోహిత్ శర్మ
49 క్రిస్ గేల్
43 గ్లెన్ మాక్స్‌వెల్
37 ఏబీ డివిలియర్స్
37 డేవిడ్ వార్నర్

ఒకే ప్రపంచ కప్ ఎడిషన్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్లు..

27 రోహిత్ శర్మ (2023)
26 క్రిస్ గేల్ (2015)
22 ఇయాన్ మోర్గాన్ (2019)
22 గ్లెన్ మాక్స్‌వెల్ (2023)
21 ఎబి డివిలియర్స్ (2015)
21 (క్వింటన్ డి కాక్ 2023)




## న్యూజిలాండ్ ముందు భారీ టార్గెట్..

విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ సెంచరీల ఆధారంగా ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్‌కు 398 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. వాంఖడే మైదానంలో టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్లకు 397 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 113 బంతుల్లో 117 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. తన వన్డే కెరీర్‌లో 50వ సెంచరీని నమోదు చేశాడు. వన్డేల్లో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 49 సెంచరీల రికార్డును విరాట్ బద్దలు కొట్టాడు. మరోవైపు శ్రేయాస్ అయ్యర్ 70 బంతుల్లో 105 పరుగులు చేశాడు. అయ్యర్ ప్రపంచకప్‌లో వరుసగా రెండో సెంచరీ సాధించాడు. శుభ్‌మన్ గిల్ 66 బంతుల్లో 80 పరుగులు, కెప్టెన్ రోహిత్ శర్మ 29 బంతుల్లో 47 పరుగులు చేశారు. న్యూజిలాండ్ తరపున టిమ్ సౌథీ 2 వికెట్లు తీశాడు. లీగ్ దశలో 9-0తో విజయం సాధించిన టీమిండియా.. ఇప్పుడు సెమీస్‌లో న్యూజిలాండ్‌తో తలపడేందుకు సిద్ధమైంది. అదే విజయ పరంపరను కొనసాగించాలని కోరుకుంటోంది. ఎందుకంటే ఓడిపోతే టీమిండియా ఇంటిబాట పట్టాల్సి ఉంటుంది. అంటే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. తొలి సెమీస్‌లో భారత్‌తో న్యూజిలాండ్ తలపడనుంది. ఐసీసీ టోర్నీల్లో ఈ ప్రత్యర్థిపై భారత్ చరిత్ర అంత బాగా లేదు. కానీ, రోహిత్ సేన ప్రపంచ ఛాంపియన్ కావాలంటే, ఈ రోజు చరిత్రను మార్చాలి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com